# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

గురువారం, జూలై 20, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేడు కాంగ్రెస్‌లోకి గద్వాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్

**హైదరాబాద్, జూలై 19 (వాయిస్ టుడే):** గద్వాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య యాదవ్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఏఐ సీసీ కార్యాలయంలో గురువారం అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సమక్షంలో వీరు కాంగ్రెస్‌లో చేరుతారు. వీరితో పాటు ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఓ కీలక నేత, మహబూబ్‌నగర్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే సహా ఐదారుగురు నేతలు కూడా పార్టీలో చేరుతారని గాంధీభవన్ వర్గాల సమాచారం. కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు.. ఢిల్లీ పెద్దలతో తెలంగాణలో చేపట్టాల్సిన పార్టీ కార్యక్రమాలపై చర్చించేందుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క గురువారం ఢిల్లీ వెళ్లనున్నారు. కాగా, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ మల్లు రవి బుధవారం రాత్రి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు.



# బీసీ దారిలో బీఆర్ఎస్

**కాంగ్రెస్ బీసీ సభలు, డిక్లరేషన్‌కు ప్రతిగా కార్యాచరణ.. బీసీలను కూడగట్టడం.. కాంగ్రెస్‌ను ఎండగట్టడమే లక్ష్యం**


- మంత్రి తలసాని కార్యాలయంలో పార్టీ బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధుల భేటీ
- హైదరాబాద్‌తోపాటు పలుచోట్ల ‘బీసీ గర్జన’ సభల నిర్వహణ
- బీఆర్ఎస్ బీసీ పథకాలు, విధానాలపై క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం
- త్వరలో బీసీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో పరేడ్‌కు యోచన
- 25న మరోమారు భేటీ...

**93 బీసీ కుల సంఘాల నేతలను పిలవాలని నిర్ణయం**

**బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే కాంగ్రెస్ భూస్థాపితమే..**

**మంత్రులు తలసాని, శ్రీనివాస్‌గౌడ్, గంగుల హెచ్చరిక**

**హైదరాబాద్:** ఉచిత విద్యుత్ అంశంలో కాంగ్రెస్‌పై మూకుమ్మడిగా విమర్శల దాడికి దిగిన భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మరో అస్త్రాన్ని సంధించేందుకు సిద్ధమైంది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇటీవల బీఆర్ఎస్‌లోని బీసీ మంత్రులు, నేతలు లక్ష్యంగా చేసిన విమర్శలు.. బీసీల్లో పట్టు కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రయత్నాలను దృష్టిలో పెట్టుకుని ప్రతిదాడికి ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కార్యాలయంలో బుధవారం బీఆర్ఎస్ బీసీ నేతల కీలక భేటీ జరిగింది. మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, - 2వ పేజీలో



# బస్సురూట్‌లో కాంగ్రెస్

**రాష్ట్రంలోని ముఖ్యనేతలంతా కలసి యాత్ర చేపట్టాలని నిర్ణయం.. ఐక్యంగా ఉందని ప్రజలకు సంకేతాలు**

- తెలంగాణ కాంగ్రెస్ ఐక్యంగా ఉందని ప్రజలకు సంకేతాలు పంపే యోచన
- ఎంపీ కోమటిరెడ్డి నివాసంలో సమావేశమైన ఠాక్రే, రేవంత్, భట్టి, ఉత్తమ్, జానా, కోదండరెడ్డి తదితరులు
- రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చ
- బస్సుయాత్రపై 22, 23 తేదీల్లో పీఏసీలో చర్చించి షెడ్యూల్ ఖరారు
- పార్టీలు, అభ్యర్థుల బలాబలాలు, సామాజిక వర్గాల ప్రభావంపై సర్వే
- బీఆర్ఎస్ వైఫల్యాలు, కాంగ్రెస్ హామీల్లోని ప్రధాన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయం బీఆర్ఎస్ నుంచి
- బీసీని సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తారా: కోమటిరెడ్డి సవాల్

**హైదరాబాద్:** రాష్ట్ర కాంగ్రెస్ నేతలంతా కలసికట్టుగా ముందుకెళ్లాలని, అంతా ఐక్యంగా ఉన్నామని ప్రజలకు తెలియజెప్పేందుకు రాష్ట్రవ్యాప్త బస్సుయాత్ర చేపట్టాలని టీపీసీసీ కీలక నేతలు నిర్ణయించారు. ఎన్నికలను ఎదుర్కొనే విషయంలో అనుసరించాల్సిన వ్యూహాలు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ)లో చర్చించాకే నిర్ణయాలు తీసుకోవాలని తీర్మానించారు. బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర కాంగ్రెస్ కీలక నేతలు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాసంలో సమావేశమయ్యారు. కోమటిరెడ్డి ఆహ్వానం మేరకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు - మిగతా 2వ పేజీలో



## ‘ఇండియా’లో బీఆర్ఎస్ లేకున్నా పొత్తు

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి స్పష్టీకరణ**

**ఇలాంటి పరిస్థితి కేరళ, బెంగాల్‌లోనూ..**

**బలమైన స్థానాల్లో సీపీఐ, సీపీఎం కలిసి పోటీ చేస్తాయని వెల్లడి**

**హైదరాబాద్:** ‘ఇండియా’ కూటమిలో బీఆర్ ఎస్ లేకపోయినా ఆ పార్టీతో పొత్తుకు సంబంధించి సీపీఐ, సీపీఎంకు ఎలాంటి సమస్య లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. ఆ కూటమిలో ఉన్న కాంగ్రెస్, వామపక్షాలు రాష్ట్రంలో కలిసి పోటీ చేసే అంశం తలెత్తద న్నారు. ‘ఇండియా’ కూటమికి, రాష్ట్రంలో ఉన్న పరిస్థితు లకు సంబంధం లేదన్నారు. బుధవారం హైదరాబాద్‌లో - 2వ పేజీలో



## ‘ఎమ్మెల్యేగా పోటీ చేయను’

**జనగామ:** ‘రాజకీయాలంటే ఇష్టం లేదు.. ఎమ్మెల్యేగా పోటీ చేసే ఆలోచన లేదు.. అందుకే నాన్న పంచాయితీ విషయంలో సీఎం కేసీ ఆర్‌ను కలవలేదు’ అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కూతురు తుల్జా భ వానీరెడ్డి అన్నారు. తన అధికారిక కార్యక్రమా లను కూతురు, అల్లుడు రాహుల్‌రెడ్డి అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి ఇటీవల హైకోర్టును ఆశ్రయించగా పోలీసులు వారిపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు విషయమై విచారణ నిమిత్తం తుల్జాభవా నీరెడ్డి బంధువు రామకృష్ణను పోలీసులు బు ధవారం పిలిపించగా, అల్లుడు, కూతురు సైతం జనగామ పీఎస్‌కు వచ్చారు. ఎమ్మెల్యే అధికారిక పర్యటనను అడ్డుకున్నారనే ఆరోపణలతోపాటు ఇతర విషయాలను పోలీసులు అడిగినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి రామకృష్ణ నుంచి వివరాలు సేకరించిన పోలీసులు.. తుల్జాభవానీరెడ్డి, రాహుల్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. కాగా, ముత్తిరెడ్డి అధికారిక కార్యక్రమాన్ని తాను ఎప్పుడూ అడ్డుకోలేదని తుల్జాభవానీరెడ్డి అన్నారు.

# చంద్రబాబు వారసుడు రేవంత్

**ఉచిత విద్యుత్‌పై సోయి లేకుండా మాట్లాడుతున్నారు.. కాంగ్రెస్ నేతలపై మంత్రి హరీశ్‌రావు ధ్వజం**

**సిద్దిపేట, జూలై 19 (వాయిస్ టుడే):** టీడీపీ అధినేత చంద్రబాబు నాయు డుకు నిజమైన వారసుడు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి టి.హరీశ్ రావు అన్నారు. ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ పార్టీ నేతల వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం సిద్దిపేట లోని రాఘవపూర్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, కాలి పోయే మోటార్లు ఉండేవని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబు వ్యవసాయం దండగ అన్నారని, కరెంట్ చార్జీలు తగ్గించమని పోరాడిన రైతులను కాల్చి చంపాడని మండిపడ్డారు. శిష్యుడు రేవంత్‌రెడ్డి కూడా చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తున్నాడని విమర్శించారు. ‘ఓ కాంగ్రెస్ నాయకుడు ఉచిత కరెంట్ వద్దంటాడు, ఒకరు మూడు గంటలు చాలు, మరొకరు ఎనిమిది గంటలు చాలంటాడు. వారంతా సోయి లేకుండా మాట్లాడుతున్నారు’ అని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి నాయ కులు



మనకు అవసరమా అని ప్రశ్నించారు. మూడు గంటల కరెంట్ అందించే పార్టీ కావాలా.. మూడు పంటలకు 24 గంటల ఉచిత కరెంట్ అందించే బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగాలో రైతులు ఆలోచించాలని మంత్రి కోరారు.

**సమ్మె వీడి.. విధుల్లో చేరండి..**

గ్రామ పంచాయతీ కార్మికులు వెంటనే సమ్మె వీడి విధుల్లో చేరాలని హరీశ్‌రావు కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అడగకుండానే రూ.వెయ్యి వేతనాన్ని పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పటికీ సీఎం కేసీఆర్ పరిశీలనలో పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్లు ఉన్నాయని, సమయానుకూలంగా నిర్ణయం తీసుకుంటారని భరోసా ఇచ్చారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్మికులతో చర్చలు జరిపి వీలైనంత త్వరగా సాయం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు.

# కేసీఆర్‌ను ఎవ్వరూ నమ్మరు..

**డబ్బులు సమకూరుస్తానని చెప్పినా.. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు**

**జాతీయ రాజకీయాల్లో రెంటికీ చెడ్డ రేవడిలా ఆయన పరిస్థితి**

**బీజేపీ నేత ఈటల ధ్వజం**



**అబిడ్స్, జూలై 19 (వాయిస్ టుడే):** జాతీయ రాజకీయాల్లో సీఎం కేసీఆర్ పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా తయారైందని బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. తాను అనుసరిస్తున్న అవకాశ రాజకీయ విధానాలతో అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ నమ్మే పరిస్థితి లేదన్నారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో ఈటల మీడియాతో మా ట్లాడారు. చివరికి తెలంగాణ ప్రజలు కూడా కేసీ ఆర్‌ను నమ్మడం లేదన్నారు. ‘విమానాలు వేసుకొని అన్ని పార్టీల దగ్గరికి వెళ్లి.. నన్ను నాయకున్ని చేయండి దేశమంతా ఎన్నికలకు ఫండింగ్ చేస్తా’ అని చెప్పి వచ్చారు. అయినా ఆయన్ను ఎవరూ నమ్మడం లేదు’ అని ఈటల విమర్శించారు.

**ఊదితే కొట్టుకు పోయే పార్టీ బీఆర్ఎస్...**

‘అక్రమ కేసులు పెట్టి బీజేపీ నాయకులను, కా ర్యకర్తలను వేధిస్తున్నారు. మీ పాలనకు పోయేకా లం వచ్చింది. కేసీఆర్ మీ పార్టీ ఊదితే కొట్టుకు పోయే పార్టీ. మాతో గొక్కోవద్దు, ఖబడ్దార్’ అని ఈటల హెచ్చ రించారు. గోషామ హల్‌లో, గజ్వేల్‌లో, హుజూరాబాద్ తదితర చోట్ల బీఆర్ఎస్ నేతలు దౌర్జన్యా నికి పాల్పడుతున్నా రని ధ్వజమెత్తారు. అధికార పార్టీ అసహనంతో బీజేపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్న విష యాన్ని కేంద్ర ప్రభుత్వం గమనిస్తోందన్నారు. గోషామహల్‌లో బీఆర్ఎస్ నేతలు దౌర్జన్యం చేస్తుంటే బీజేపీ కార్పొరేటర్ శశికళ సముదాయించే ప్రయత్నం చేయగా.. చివరికి ఆమెపై - 2వ పేజీలో

# బెంగళూరుకు వెళ్లలేదంటే బీజేపీతో ఉన్నట్టు కాదు

**అఖిలపక్ష సమావేశం అనంతరం బీఆర్ఎస్ ఎంపీ కే.కేశవరావు**

**న్యూఢిల్లీ:** బెంగళూరులో ఇటీవల జరిగిన విపక్ష పార్టీల సమావేశానికి బీఆర్ఎస్ హాజరుకాలే దంటే తాము బీజేపీతో ఉన్నట్టు కాదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు కే.కేశవరావు స్పష్టం చేశారు. 26 పార్టీలు ఒకవైపు, 38 పార్టీలు ఒకవైపు అన్న లెక్కలు రాజకీయాల్లో పనికిరావని, సిద్ధాంతపరంగా ఎవరు ఎటు ఉన్నారు అన్నది చూడాలన్నారు. పార్లమెంట్ వర్షాకా ల సమావేశాల నేపథ్యంలో బుధవారం ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావే శంలో బీఆర్ఎస్ తరపున ఎంపీలు కే.కేశవరావు, నామా నాగేశ్వరరావులు పాల్గొన్నారు. అనం తరం ఎంపీ కేకే మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో అర్థ గణాంకాలు పనిచేయ వని, రెండు రెండు నీటి బిందువులు కలిస్తే నాలుగు బిందువులు కావని కేవలం ఒక నీటి బిందువే అవుతుందన్నారు. కూట ములు విఫల ప్రయోగాలు అని ఇప్పటికే రుజువైందని వ్యాఖ్యానించారు. ఇండియా కూట మిలో ఉంటే బీజేపీకి వ్యతిరేకం అని, లేకపోతే బీజే పీకి మిత్రులని అనుకోవద్దన్నారు. ఈ రెండు సమా వేశాలకు బీఆర్ఎస్‌తోపాటు చాలా రాజకీయ పార్టీలు వెళ్లలేదన్నారు. ఐదుగురు జడ్జిల విషయంలో రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును కాదంటూ కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ ఆర్డినెన్స్ తేవడం అహంకారపూరితమని కేకే మండిపడ్డారు. న్యాయమూ ర్తుల కంటే తమకే ఎక్కువ తెలుసు అన్న ధోరణిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు.

**విభజన చట్టంలోని అంశాలపై చర్చ జరగాలి : నామా**

విభజన చట్టంలోని హామీలు, పెండింగ్‌లో ఉన్న అంశాలపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చ జరగాలని అఖిలపక్ష సమావేశంలో కోరామని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణకు సంబంధించిన పెండింగ్ అంశాలు, పెండింగ్ నిధుల అంశంపై చర్చ జరగాలని ప్రతీ పార్లమెంట్ సమావేశ సమయంలో పట్టుబడుతున్నా, కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ సమావేశాల్లో గవర్నర్ వ్యవస్థపై కూడా చర్చ జరగాల్సిన అవసరముందన్నారు. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, నిరుద్యోగ సమస్యపైన చర్చ జరగడంతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని నామా డిమాండ్ చేశారు.

## టీ హబ్‌తో స్టార్టప్‌లకు ప్రోత్సాహం

**ఫౌండర్స్ ల్యాబ్ ప్రారంభోత్సవంలో కేటీఆర్**

**హైదరాబాద్, జూలై 19:** వినూత్న ఆలోచనలున్న స్టార్టప్‌లకు మంచి ఆదరణ లభిస్తోందని, యువతను ఆంత్రప్రెన్యూర్లుగా ప్రోత్సహించేందుకే టి-హబ్, వి-హబ్, టి-వర్క్స్, అగ్రి హబ్‌లు ఏర్పాటు చేశామని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ కార్యాలయంలో నెలకొల్పిన ఫౌండర్స్ ల్యాబ్‌ను మంత్రి బుధవారం ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల్లోని విద్యాసంస్థలు, యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కాలేజీల్లో ఈ సంస్థ కార్యకలాపాలు కొనసాగించనుంది. మంత్రి మాట్లాడుతూ స్టార్టప్ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని, యువతను ఈ దిశగా ప్రోత్సహిస్తున్నామన్నారు.



ఫౌండర్స్ ల్యాబ్ సంస్థ కాలేజీ స్థాయి నుంచే విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా శిక్షణ అందించడం - మిగతా 2వ పేజీలో

# పార్టీ పటిష్టానికి అధికార ప్రతినిధులే కీలకం

**రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి ఠాక్రే**



**హైదరాబాద్, (వాయిస్ టుడే):** పార్టీని పటిష్టపర చడంలో అధికార ప్రతినిధుల పాత్ర కీలకమని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే స్పష్టం చేశారు. ప్రతి అంశంపై లోతైన అధ్యయనం చేసి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలని ఆయన సూచించారు. బుధవారం సాయంత్రం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డిలతో కలిసి ఆయన గాంధీభవన్‌లో పీసీసీ అధికార ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఠాక్రే మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలు తెలుసుకుని సిద్ధాంతాలకు అనుగుణంగా అధికార ప్రతినిధులు పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా మాట్లాడాలని సూచించారు. ఎక్కడికక్కడ స్థానిక సమస్యలను గుర్తించి వెంటనే స్పందించాలని కోరారు. ప్రజా సమస్యలపై మాట్లాడినప్పుడే వారు మన పక్షాన నిలబడతారన్న విషయాన్ని గుర్తెరగాలని అధికార ప్రతినిధులకు ఠాక్రే దిశానిర్దేశం చేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 20 జులై, 2023

# కేసీఆర్‌ను ఎవ్వరూ నమ్మరు..

(మొదటి పేజీ తరువాయి)

కేసులు పెట్టడం అన్యాయమన్నారు.

**ఎమ్మెల్యే రాజాసింగ్‌తో ఈటల భేటీ**

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌తో ఈటల సమావేశమయ్యారు. ధూల్‌పేటలోని రాజాసింగ్ నివాసానికి విచ్చేసి పలు అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే ఈటల మీడియా తో మాట్లాడుతూ, రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివే త జాతీయ నాయకత్వ పరిధిలో ఉందన్నారు. దీని పై త్వరలోనే నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నానని చెప్పారు. ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ... బీ ఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా తిరి గి బీజేపీదే విజయమన్నారు. కార్యకర్తలకు, నాయ కులకు తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు.

# ‘ఇండియా’లో బీఆర్ఎస్ లేకున్నా పొత్తు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మీడియాతో మాట్లాడారు. కేరళ ఎన్నికల్లో వామ పక్షాలు, కాంగ్రెస్ కూటములే ప్రధా న ప్రత్య ర్థులని, అలాగే పశ్చిమ బెంగాల్‌లో సైతం తృణమూల్ కాంగ్రెస్, వామపక్షాలు ప్రత్యర్థు లని, కానీ జాతీయ స్థాయిలో దేశం కోసం ‘ఇండియా’ కూటమిలో భాగస్వాములుగా లేరా? అని కూనంనేని ప్రశ్నించారు. రాష్ట్రాల్లో ఆయా పార్టీల మధ్య పోరాటం ఉన్నప్పటికీ దేశ ప్రజల ప్రయోజ నాలు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీని ఓడించేందుకు జాతీయ స్థాయిలో ఒకటిగా ఉన్నామని వివరించారు.

**ప్రీ పోల్, పోస్ట్ పోల్ పొత్తులు**

కొన్ని ఎన్నికల ముందు (ప్రీ పోల్), కొన్ని ఎన్నికల అనంతర (పోస్ట్ పోల్) పొత్తులు ఉంటాయని కూనంనేని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నా మని, ఆ పొత్తు కొనసాగుతుందని స్పష్టం చేశారు. సీపీఐ, సీపీఎం బలంగా ఉన్న నియో జకవర్గాలను గుర్తించామని, ఈ స్థానాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ పోటీ చేస్తామని చెప్పారు.

**26 నుంచి ’సేవ్ ఆర్టీసీ’ పేరిట నిరసన**

ప్రమాదంలో పడిన ఆర్టీసీని రక్షించుకునేందుకు ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు ‘సేవ్ ఆర్టీసీ’ పేరు తో రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల వద్ద నిరసన కార్య క్రమాలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహిస్తా మని కూనంనేని తెలిపారు. ఆగస్టు 7న ఇళ్లు, గుడిసెలకు పట్టాలివ్వాలనే డిమాండ్‌తో పాటు ఇతరత్రా సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలు, కలెక్టరేట్‌లు ముట్టడిస్తామన్నారు.

# టీ హబ్‌తో స్టార్టప్‌లకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

మంచి పరిణామం అన్నారు. ఫౌండర్స్ ల్యాబ్ సంస్థ వ్యవస్థాపకులు శకుంతల కాసం గడ్డ మాట్లాడుతూ ఫార్మా, అగ్రికల్చర్, మేనేజ్‌మెంట్ రంగాలను ఇంజనీరింగ్‌తో అను సంధానం చేయడం ద్వారా సమాజానికి అవసరమైన ఆవిష్కరణలకు అవకాశం ఉందన్నారు.

# తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అలోక్ అరాధే

**ఛత్తీస్‌గఢ్ హైకోర్టు న్యాయమూర్తి.. జస్టిస్ శామ్ కోషి తెలంగాణకు బదిలీ**

**4 హైకోర్టులకు కొత్త సీజేల నియామకం**



**న్యూఢిల్లీ, జూలై 19 :** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ అరాధే నియమితులయ్యారు . సీజేగా ఉన్న జస్టిస్ ఉజ్జల్ భుయాన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బదిలీ కావడంతో జస్టిస్ అలోక్‌ను నియమించాలని ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. ఈ మేరకు బుధవారం కేంద్ర న్యాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై తెలంగాణ హైకోర్టు సీజేగా నియమితులయ్యారు. 1964 ఏప్రిల్ 13న రాయ్‌పూర్‌లో జన్మించిన జస్టిస్ అలోక్ 1988లో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. 2009 డిసెంబరు 29న మధ్యప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులైన ఆయన 2011 ఫిబ్రవరి 15న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2016 సెప్టెంబరులో జమ్ము కశ్మీర్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2018లో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ప్రస్తుతం కర్ణాటకలో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. అలాగే ఛత్తీసగఢ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. శామ్ కోషిని తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీం కోర్టు కొలీజియం చేసిన సిఫారసులను కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌కు చెందిన జస్టిస్ శామ్ 1967 ఏప్రిల్ 30న జన్మించారు. 1991 మార్చిలో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. 2000 వరకు మధ్యప్రదేశ్ హైకోర్టులో, అప్పటి నుంచి 2013 వరకు ఛత్తీసగఢ్ హైకోర్టులో సివిల్, రాజ్యాంగ, కార్మిక కేసుల్లో వాదించారు. 2013 సెప్టెంబరు 16న ఛత్తీసగఢ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. కాగా తెలంగాణతో సహా నాలుగు రాష్ట్రాల హైకోర్టులకు నూతనంగా ప్రధాన న్యాయమూర్తులు నియమితులయ్యారు. ఇందుకు కొలీజియం చేసిన సిఫారసులను రాష్ట్రపతి ఆమోదించారు. తెలంగాణ హైకోర్టుకు జస్టిస్ అలోక్ అరధె సీజేగా నియమితులయ్యారు.

# అమిత్‌షాతో పవన్ భేటీ



**న్యూఢిల్లీ, జూలై 19:** జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ బుధవారమిక్కడ బీజేపీ అగ్ర నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. బుధవారం రాత్రి 8 గంటల సమయంలో నాదెండ్ల మనోహర్‌తో కలసి ఆయన నార్త్ బ్లాక్‌లోని హోం శాఖ కార్యాలయంలో షాను కలుసుకున్నారు. ఇద్దరూ 25 నిమిషాలు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, జగన్ వ్యవహారంపై మంతనాలు సాగించినట్లు తెలిసింది. అలాగే, వచ్చే ఎన్నికల్లో పొత్తుల అంశమూ వారి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం.

# 99 లక్షల మంది పిల్లలకు డీ వార్మింగ్!

## పిల్లల్లో నులిపురుగుల నివారణకు ట్యాబ్లెట్ల పంపిణీ.. గురువారం ప్రారంభించనున్న మంత్రి హరీశ్ రావు

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 99 లక్షల మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ ట్యాబ్లెట్లు పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలోని 1-19 ఏండ్ల మధ్యవయసున్న వారికి ట్యాబ్లెట్ల పంపిణీని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు హైదరాబాద్‌లోని, నారాయణగూడలో గల మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాల వేదికగా ప్రారంభిస్తారు. ఏదేని కారణం వల్ల గురువారం ట్యాబ్లెట్లు తీసుకోలేని విద్యార్థుల కోసం ఈ నెల 27వ తేదీన మరోసారి డీవార్మింగ్ కార్యక్రమం నిర్వహిస్తారు. గతేడాది 96.47 లక్షల మందికి ట్యాబ్లెట్లు పంపిణీ చేయగా.. ఈ సారి సుమారు 2.5 లక్షల మంది పెరిగారు. అంగన్వాడీలు, ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, ఇంటర్ కాలేజీల్లో డీ వార్మింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. స్కూల్ బయట ఉన్న పిల్లలకు ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ హెల్పర్ల సాయంతో అంగన్వాడీ కేంద్రాల్లో ట్యాబ్లెట్లు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 41,337 మంది టీచర్లకు, 35,700 మంది అంగన్వాడీలకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చింది.

- **ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులు - 60.56 లక్షలు**
- **ప్రైవేట్ విద్యాసంస్థల్లోని విద్యార్థులు - 34.68 లక్షలు**



- **స్కూల్ బయట ఉన్నవారు - 3.73 లక్షలు**

పిల్లల శరీరాల్లోకి వివిధ మార్గాల ద్వారా నులిపురుగులు చేరతాయి. కలుషిత ప్రాంతాల్లో చెప్పులు లేకుండా నడవడం, కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం చేతులు శుభ్రత లేకుండ తినడం, సరిగా ఉడకని మాసం ద్వారా, పెంపుడు జంతువులు ద్వారా ఇవి శరీరంలోకి చేరుతాయని నిపుణులు చెప్తున్నారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో ఇవి పొట్టలోకి చేరుతాయి. పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక ఎదుగుదల సరిగా లేకపోవడం, తరుచూ తీవ్రమైన కడుపునొప్పి రావడం వంటి సమస్యలకు దారి తీస్తాయి. ఈ సమస్యల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు ప్రభుత్వం ఏటా ‘డీ వార్మింగ్ డే’ను నిర్వహిస్తున్నది. తీపి పదార్థాలు తినాలనే కోరిక పెరగడం, తరుచూ కడుపు నొప్పి, ఎక్కువగా ఆకలి కావడం, తలనొప్పి, మట్టి తినడం, తలలో పేలు పెరగడం వంటివన్నీ నులిపురుగులు ఉన్నాయనడానికి సంకేతాలని నిపుణులు పేర్కొంటున్నారు. వీటి నివారణకు ఆల్బెండజోల్ ట్యాబ్లెట్లు వేయడం ఉత్తమ మార్గమని, ప్రపంచవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు.

**ఏ వయసు వారికి ఎంత డోసు....**

- 1-2 ఏండ్లు: సగం ట్యాబ్లెట్‌ను పొడిగా మార్చి, నీళ్లలో కలిపి ఇస్తారు.
- 2-3 ఏండ్లు: ఒక ట్యాబ్లెట్‌ను పొడిగా మార్చి, నీళ్లలో కలిపి తాగిస్తారు.
- 3-19 ఏండ్లు: ట్యాబ్లెట్‌ను చప్పరించాలని సూచిస్తారు.
- ఈ ప్రక్రియ మొత్తం టీచర్ల పర్యవేక్షణలో జరుగుతుంది. ఖాళీ కడుపుతో ఉన్న విద్యార్థులకు ట్యాబ్లెట్ ఇవ్వరు.
- దుష్ప్రభావాలు దాదాపు ఉండవు. నులిపురుగులు ఎక్కువగా ఉన్న కొందరు విద్యార్థుల్లో మాత్రం కాస్త నీరసం, వాంతి వంటి లక్షణాలు కనిపిస్తాయి.

# బీసీ దారిలో బీఆర్ఎస్



(మొదటి పేజీ తరువాయి)

పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సంస్థల చైర్మన్లు ఇందులో పాల్గొన్నారు. భేటీపై కొన్ని గంటల ముందు మాత్రమే సమాచారం అందడంతో పరిమిత సంఖ్యలోనే బీసీ నేతలు హాజరయ్యారు. ఈ క్రమంలో ఈ నెల 25న విస్తృత స్థాయిలో బీసీ నేతల భేటీ నిర్వహించాలని నిర్ణయించారు.

**కాంగ్రెస్‌ను ప్రజాక్షేత్రంలో ఎండగడదాం**

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇటీవల బీసీ మంత్రులు, ఇతర నేతల పట్ల చేసిన వ్యాఖ్యలు, బీసీ నేత దాసోజు శ్రవణ్‌కు వచ్చిన బెదిరింపులు తదితర అంశాలు తలసాని ఆధ్వర్యంలోని భేటీలో ప్రస్తావనకు వచ్చాయి. బీసీ సభల పేరిట ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ చేస్తున్న హడావుడి, సూర్యాపేటలో సభ నిర్వహించి బీసీ డిక్లరేషన్ ప్రకటించేందుకు చేస్తున్న సన్నాహాలపైనా నేతలు చర్చించారు. బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం బీసీల కోసం అమలు చేసిన పథకాలు, చేకూరిన లబ్ధి తదితరాలను విశ్లేషించారు. ఆత్మ గౌరవ భవనాలు మొదలుకుని అన్ని బీసీ కులాల కోసం అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్‌ను ఎండగట్టాలని.. లేకుంటే కాంగ్రెస్ బీసీలను తప్పుదోవ పట్టించే అవకాశం ఉందని భేటీలో పాల్గొన్న నేతలు అభిప్రాయపడ్డారు.

**కార్యాచరణపై ఈ నెల 25న విస్తృత భేటీ**

బీసీల ఆత్మగౌరవాన్ని చాటడంతోపాటు బీసీల కోసం బీఆర్ఎస్ అనుసరిస్తున్న విధానాలు, పథకాలను వివరించేందుకు ‘బీసీ గర్జన’ పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ బీసీ నేతలు నిర్ణయించారు. హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లా కేంద్రాల్లోనూ బీసీ ఆత్మగౌరవ సభలు నిర్వహించాలనే ఆలోచనకు వచ్చారు. రాష్ట్ర మంత్రివర్గం మొదలుకుని పార్లమెంట్, అసెంబ్లీ, ప్రభుత్వ కార్పొరేషన్లు, స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నేతలతో పరేడ్ నిర్వహించాలనే ప్రతిపాదన కూడా వచ్చింది. ఈ కార్యక్రమాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు ఈ నెల 25న హైదరాబాద్‌లో మరోమారు విస్తృత స్థాయి భేటీ నిర్వహించాలని నిర్ణయించారు. దీనికి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు, 93బీసీ కుల సంఘాల నేతలను ఆహ్వానించనున్నారు.



# బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే కాంగ్రెస్ భూస్థాపితమే..

**మంత్రులు తలసాని, శ్రీనివాస్‌గౌడ్, గంగుల హెచ్చరిక**

**త్వరలో బీసీ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడి**

**హైదరాబాద్:** బీసీ ప్రజాప్రతినిధులపై వ్యక్తిగతంగా కించ పర్చే ఆరోపణలు చేస్తున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీరు సరికాదని మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్ మండిప డ్డారు. బీసీల జోలికొస్తే బీసీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తారని హెచ్చరిం చారు. తలసాని కార్యాలయంలో బీసీ నేతల భేటీ అనంత రం వారు మీడియాతో మాట్లాడారు. బీసీలలో ఎదుగుతున్న నాయకత్వాన్ని చులకన చేస్తూ కొందరు కాంగ్రెస్ నేతలు అహంకారంతో మాట్లాడుతు న్నా రని ఆరోపించారు. పెయిడ్ ఆర్టిస్టులతో బీసీల్లో కొట్లాట పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జనాభాలో 56శాతంగా ఉన్న బీసీలు ఆత్మగౌరవాన్ని వదులుకోబోర న్నారు. 130 ఏళ్ల చరిత్ర ఉందంటున్న కాంగ్రెస్ ఎంత మంది బీసీలకు ఎమ్మెల్యేలుగా టికెట్లు ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బీసీలను కదిలించేందుకు అవసరమైన కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

# బస్సురూట్‌లో కాంగ్రెస్



(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్య నేతలు ఎం.కోదండరెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, జానారెడ్డి, షబ్బీర్‌అలీ, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, బి.మహేశ్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు ఈ లంచ్ భేటీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, రాష్ట్ర పార్టీలోని అంతర్గత పరిణామాలపై చర్చించారు.

**దూకుడుగా వెళ్లాల్సిందే..**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్, బీజేపీలపై రాజకీయ దాడులు చేయడంలో రాష్ట్ర కాంగ్రెస్ పక్షాన సఫలీకృతం అవుతున్నామని.. ఇక మీద ఈ దూకుడు మరింత పెంచాలని భేటీలో నేతలు నిర్ణయానికి వచ్చారు. ముఖ్యంగా నేతలంతా కలసి పనిచేస్తున్నారన్న భావన కలిగించాలని, ఇందుకోసం ఐక్యంగా బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించారు. యాత్రలో ఎవరెవరు పాల్గొనాలి? ఎప్పట్నుంచి ఎప్పటి వరకు, ఏ రూట్లో యాత్ర నిర్వహించాలన్న దానిపై ఈనెల 22న లేదా 23న పీఏసీ సమావేశం నిర్వహించి ఖరారు చేయాలని అభిప్రాయానికి వచ్చారు.

**అన్ని నియోజకవర్గాల్లో సర్వే..**

ఎన్నికల కోసం అభ్యర్థుల ఖరారు అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని, ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సర్వే చేయించాలని నేతలు నిర్ణయించారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీలు, అభ్యర్థుల బలాబలాలతోపాటు ఏ నియోజకవర్గంలో ఏ సామాజికవర్గం ఎంత మేర ప్రభావం చూపుతుందన్న అంశాలపై పక్కా అవగాహనకు వచ్చేలా సర్వే ఉండాలని.. త్వరగా దానిని ప్రారంభించాలని తీర్మానించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వైఫల్యాలు, కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో విస్తృత చర్చ జరిగేలా ప్రచారం చేయాలని.. ప్రధానమైన అంశాలను ఎంచుకుని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అభిప్రాయానికి వచ్చారు. ఇక కొత్తగా పార్టీ చేరే వారిలో ఎక్కువ మంది ఎమ్మెల్యే టికెట్లపై ఆశలు పెట్టుకుని వస్తున్నారని.. బేషరతుగా పార్టీలో చేరాలనుకున్న వారికే అవకాశం ఇవ్వాలని, ఎన్నికల సమయంలో సమర్థులకే టికెట్లు ఇవ్వాలని నిర్ణయించారు. మరోవైపు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరే సందర్భంగా చేపట్టే బహిరంగసభ కోసం ఈనెల 30వ తేదీలోపు తేదీని ఖరారు చేసేలా ఢిల్లీ పెద్దలతో మాట్లాడాలని, ప్రియాంకా గాంధీ సమయం తీసుకోవాలని నిర్ణయానికి వచ్చారు. దీనికి సంబంధించి తాక్రే, రేవంత్ గురువారం ఢిల్లీ వెళ్లనున్నారు.

# బీఆర్ఎస్ నుంచి బీసీని సీఎం అభ్యర్థి ప్రకటిస్తారా?

## ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సవాల్ .. బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ మాత్రమేనని వ్యాఖ్య

**హైదరాబాద్:** రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీనేనని, బీసీల గురించి తమకు బీఆర్ఎస్ పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీని పీసీసీ చీఫ్ చేసిందని, బీఆర్ఎస్‌కు దమ్ముంటే బీసీని సీఎం అభ్యర్థిగా ప్రకటించాలని సవాల్ చేశారు. బుధవారం తన నివాసంలో కీలక నేతలతో భేటీ అనంతరం కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడారు. మంత్రి తలసాని విమర్శలకు రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారే తప్ప బీసీలను కించపర్చేలా మాట్లాడలేదని పేర్కొన్నారు. అన్ని కులాలు, మతాలను గౌరవించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని చెప్పారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులంతా ఐక్యంగా ఉన్నారని చాటేందుకే ఈ భేటీ నిర్వహించామని చెప్పారు. మీటింగ్‌లో చర్చించిన అంశాలన్నీ బయటికి వెల్లడిస్తే నాలుగు నెలల తర్వాత ఖాళీ కావాల్సిన ప్రగతిభవన్ ఇప్పుడే ఖాళీ అవుతుందని వ్యాఖ్యానించారు.

# శ్రీవినాయక ఆలయ అభివృద్ధికి రూ.6 లక్షల చెక్కు విరాళంగా అందజేత

### బీజేపీ భరోసా యాత్రలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి, జులై 19(వాయిస్ టుడే ): బాలానగర్ లో42వ రోజుకు చేరిన ఇంటింటికి బిజెపి భరోసా యాత్ర కార్యక్రమంలో భాగంగా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గడప గడపకు ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సేవా సుపరిపాలన గురించి ప్రజలకు తెలియజేస్తూ, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ విజయవంతంగా ముందుకు కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు తన తండ్రిగారైన దివంగత నేత వడ్డేపల్లి నరసింగ్ రావు బాటలో నడుస్తూ ధార్మిక సేవా కార్యక్రమాల్లో తనదైన పాత్ర పోషిస్తున్నారు, నవజీవన్ నగర్ లోని శ్రీ వినాయక ఆలయం యొక్క ప్రాకార నిర్మాణం చేయించాలని దానికి దాదాపుగా రూ.6 లక్షల రూపాయలు ఖర్చవుతుందని నవజీవన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు వడ్డేపల్లి రాజేశ్వరరావుకు తెలిపారు. వారి కోరిక మేరకు వెంటనే ప్రాకార నిర్మాణాన్ని పూర్తిగా తానే చేయిస్తానని మాట ఇచ్చి, పూజలు నిర్వహించి తన చేతులమీదుగా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఘనంగా సన్మానించి శ్రీ విఘ్నేశ్వరుని కృప ఎల్లప్పుడు తనపైన ఉంటుందని మనోవంచ ఫలిస్తుందని ఆలయ పూజారులు ఆశీర్వదిస్తూ లడ్డు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టి.అరుణ్ బాబు, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, కోశాధికారి శ్రీరామమూర్తి, ఉపాధ్యక్షులు సంతోష్, ప్రవీణ్ కృష్ణ, కార్యదర్శి ప్రసాద్, ధర్మారెడ్డి, సురేందర్ రెడ్డి మరియు డివిజన్ బిజెపి జి .రమేష్, లక్ష్మణ్, కే. రమేష్, శివరంజని తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడులపై తగు చర్యలు తీసుకోవాలి

### జోనల్ కమిషనర్ మమతకు జనసేన నేత వినతి



కూకట్ పల్లి, జులై 19(వాయిస్ టుడే): జనసేన పార్టీ రాష్ట్ర మరియు కూకట్ పల్లి ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ సూచనల మేరకు బుధవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ మమత కు వినతిపత్రాన్ని అందజేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో వీధి కుక్కల దాడులు అధికమై య్యాయని గత రెండు రోజుల క్రితం కూకట్ పల్లి డివిజన్ పరిధిలో ఉన్న దయార్ గూడ రూప సెంటర్లో మయాంక్ అనే 9 ఏళ్ల బాలుడు ఆడుతున్న సమయంలో కుక్కలు దాడి చేసి బాలుడిని తీవ్రంగా గాయపరచాయి. గతంలో కూడా మూసాపేట్ డివిజన్ పరిధిలోని యాదవ బస్తీ, కబీర్ నగర్, ఫతేనగర్ డివిజన్ భవానీ నగర్ లో కుక్కల దాడుల వల్ల ప్రజలు ముఖ్యంగా స్త్రీలు, పిల్లలు గాయపడ్డారు. నియోజక వర్గంలో అన్ని డివిజన్ లో వీధి కుక్కలు అధిక సంఖ్యలో ఉండటం వల్ల అవి మనుషుల మీద దాడి చేస్తున్నాయని, కావున వెంటనే మరోసారి దాడులు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుని నియోజకవర్గంలో వీధి కుక్కల వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులు మరియు సమస్యలను పరిష్కరించవలసిందిగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ తరఫున కోరుతున్నట్లు వినతిపత్రం లో కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , వేముల మహేష్, నాగేంద్ర, వెంకటేశ్వరరావు, కిషోర్, నాగరాజు, కలిగినీడి ప్రసాద్, రాము, పండు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## మన్నేపల్లి గోపి చారి ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపు

### పాల్గొన్న బీసీ నేత తేళ్ల హరికృష్ణ



కూకట్‌పల్లి, జులై 19(వాయిస్ టుడే): కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ తులసి నగర్ వాస్తవ్యులు మన్నేపల్లి గోపి చారి ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ బోనాలు పండగ మరియు పలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ వికాస్ సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, బీసీ సమాజ్ జర్నలిస్ట్ ఫోరం సభ్యులు తేళ్ల హరికృష్ణ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి వివేకానంద నగర్ 122 డివిజన్ ఐక్యత యంగ్ అండ్ డైనమిక్ యూత్ సభ్యులు, కూకట్ పల్లి పాత్రికేయ శ్రీనివాస్ రెడ్డి, ఉద్యమ నేత సిల్వర్ మనీష్, సత్యనారాయణ, సతీష్ కుమార్, సంతోష్ చక్రవర్తి, తులసి నగర్ కాలనీ వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బాధితుడి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

### ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం పంపిణీ

అమీన్పూర్ (వాయిస్ టుడే): ప్రమాదంలో మృతి చెందిన ప్రైవేటు ఉద్యోగి కుటుంబానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అండగా నిలిచారు. అమీన్పూర్ మండలం వడక్పల్లి గ్రామానికి చెందిన బిక్షపతి హెచ్ఎమ్ డబ్ల్యూ ఎస్ సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల గ్రామ శివారులో నిర్మిస్తున్న వంతెన నిర్మాణం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బిక్షపతి మృతి చెందారు. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్ తో చర్చించి మృతుని కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించేలా ఒప్పించారు. ఈ మేరకు బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. మృతుడి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. త్వరలోనే ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ... రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతోపాటు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి లైసెన్సులు అందించడంతోపాటు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ లలిత మల్లేష్, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, దాయార సర్పంచ్ భాస్కర్ గౌడ్, జానకంపేట సర్పంచ్ పాండు యాదవ్, సీనియర్ నాయకులు రాజు, రామిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



పటాన్చెరు డీఎస్పీగా నియమితులైన పురుషోత్తం రెడ్డి బుధవారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## అమీన్‌పూర్‌లో ఫలహారం బండి ఊరేగింపు వేడుకలో పాల్గొన్న: కాట శ్రీనివాస్ గౌడ్



అమీన్‌పూర్: ఆషాడ మాస బోనాల సందర్భంగా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్ పూర్ గ్రామంలో రాట్నాల పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న లిపటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, రవీందర్, లక్ష్మణ్, అశోక్, నరసింహ, రత్నాకర్, నందు, చుక్కారెడ్డి, క్రిష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలు జరిగిన విధంగా ఏ రాష్ట్రంలోనూ ఏ ఉత్సవాలు జరగవవు

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు(వాయిస్ టుడే): పటాన్చెరువు మండలం చిట్కుల్ గ్రామ వడ్డెర కాలనీలో నిర్వహించిన బోనాల మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు,అనంతరం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు,బోనాల ఉత్సవ నిర్వాహకులు క్రేన్ సహాయంతో నీలం మధు ముదిరాజ్ కు భారీ గజమాల వేసి ఘనంగా సత్కరించారు,బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా తెలంగాణ సంస్కృతిసంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నిర్వహించుకోవడం మనకు గర్వకారణమని ఆయన తెలిపారు,బీఆర్ఎస్ ప్రభుత్వం పండుగలకు అధికార హోదా కల్పించబట్టే బోనాల ఉత్సవాల అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నారని తెలిపారు,మన సాంప్రదాయాలను మనమే గౌరవించుకోవడంతోపాటు ఇతరుల సంప్రదాయాలకు విలువ ఇచ్చే విధంగా ఉండాలని ఆయన తెలిపారు పటాన్చెరు అంటే మినీ భారతదేశం అని ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు ఉంటారని వీరందరూ కూడా మన సహోదరులే అని ఆయన తెలిపారు ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ అందరినీ సమానంగా చూస్తూ సంక్షేమ పథకాలు అంద చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని చేసినా కూడా బీఆర్ఎస్ ఈసారి అధికారం చేపట్టి హ్యాట్రిక్ సాధిస్తుందని ఆయన తెలిపారు అందువల్ల మనందరం బీఆర్ఎస్ ను ముందంజలో ఉంచాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ విషయంలో మీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నేను ముందుండేలా మీకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటేశ్, రాజ్ కుమార్,నాయకులు శ్రీను, అభిరామ్, ఈశ్వర్, కుపాస్వామి, భీమ,శంకర్,రాజు,మారుతి, భీమ, నాగేష్, రాము,రాజు, ఉదయ్,నాగరాజు, యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వరంగ బ్యాంక్‌లను ప్రేవేటికరణ చేసే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

నారాయణగూడ: ప్రభుత్వరంగ బ్యాంక్‌లను ప్రేవేటికరణ చేసే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అప్ప స్వామి కోరారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జాతీయస్థాయి ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా బ్యాంక్ బచావో , దేశ్ బచావో పేరిట బస్సు యాత్రను నిర్వహించినట్లు తెలిపారు. 55వ బ్యాంక్ నేషనలైజేషన్ డే సందర్భంగా హైదరాబాద్ నారాయణగూడలోని కాన్ఫెడరేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. స్వాతంత్రం ముందు బ్యాంకుకు ప్రేవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉండేవని... స్వాతంత్ర్య అనంతరం కేంద్ర ప్రభుత్వం 1969 లో బ్యాంకుల జాతీయకరణ చేసిందన్నారు. ప్రభుత్వరంగ బ్యాంక్ లతోనే దేశంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందయని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలను అందించడానికి ఎంతో కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రేవేటీపరం చేస్తే ప్రజలపై భారం పడుతుందని తెలిపారు. ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడుకొనేందుకు తన పోరాటంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



## ఆమ్ ఆద్మీ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల కన్వీనర్ల నియామకం

అంబర్ పేట, జూలై 19 బీ (వాయిస్ టూ డే) ఆమ్ ఆద్మీ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాల కన్వీనర్లను నియమించారు. ఆప్ తెలంగాణ ప్రొఫెషనల్ వింగ్ కన్వీనర్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ హరి చరణ్ అసెంబ్లీ కన్వీనర్ల ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు ప్రవీణ్ యాదవ్, మహమ్మద్ అలీ, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రణధీర్ సింగ్ రాణాలతో కలిసి నియామక పత్రాలను అందించారు. ఇందులో నాంపల్లి నియోజకవర్గ కన్వీనర్ గా సయ్యద్ నెహ్రి జస్సాన్, సనత్ నగర్ కన్వీనర్ గా జై సింగ్ యాదవ్, సికింద్రాబాద్ కన్వీనర్ గా షాదద్ ఖాన్, ముషీరాబాద్ కన్వీనర్ గా రాకేష్ సింగ్ లను నియమించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరి చరణ్ సింగ్ మాట్లాడుతూ ఈరోజు దేశవ్యాప్తంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఐడియాలజీ, అరవింద్ కేజ్రీవాల్ ఆలోచనలకు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు మెచ్చుకొని ముందుకు వస్తున్నాయన్నారు. ఈ తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత నాయకులపై ఉందని చెప్పారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కన్విజనులను నియమించడం జరిగిందని తెలిపారు. మెంబర్షిప్ డ్రైవ్ పెంచాలని నాయకులకు సూచించారు. రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రం దేశంలో ఒక చారిత్రాత్మకమైన సంఘటన చోటుచేసుకుందన్నారు. బెంగళూరులో ఐదు జాతీయ పార్టీలు, వివిధ రాష్ట్రాల ప్రాంతీయ పార్టీలు ఒక కూటమిగా ఏర్పాటై మోడీ ప్రభావత్వాన్ని గద్దెదించేందుకు సమావేశం నిర్వహించడం చారిత్రాత్మకమన్నారు. మోడీ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఫెడరల్ వ్యవస్థను కూల దోస్తుందని ఆరోపించారు.



## బీజేపీలో చేరనున్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి, జులై 19(వాయిస్ టుడే): నవభారత నిర్మాణం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలకు ఆకర్షితులై సామాజిక సేవకులు, వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ బుధవారం మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి తో కలిసి ఢిల్లీ చేరుకుని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని భారతీయ జనతా పార్టీలో చేరనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా ఆహ్వానం పలికినట్లు తెలిపారు.

## నిరుపేదవకు వరం ముఖ్యమంత్రి సహాయనిది

### బీఆర్ఎస్ సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



కూకట్ పల్లి, జులై 19(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకర్గం పరిధిలోని రామాలయం వీదిలో నివసించే శామీర్ పేట్ సుహాసిని భర్త రవీందర్ అనారోగ్యంతో ఒమిని హాస్పిటల్ లో హార్ట్ కు స్టంట్ వేయించుకున్నారు. చికిత్స అనంతరం, కూకట్ పల్లి లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వెళ్ళి సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావును సంప్రదించించారు. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి సహయనిధికి దరకాస్తు చేయించి ప్రభుత్వ పెద్దల సహకారంతో వారికి రూ. 60,000ల రూపాయలు మంజూరు చేయించారు. బుధవారం సంబంధిత చెక్కును పార్టీ కార్యాలయంలో రవీందర్ భార్య సుహాసినికి అందజేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి కేసీఆర్, వెంకటేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
గురువారం 20 జూలై 2023



## ఫౌండర్స్ ల్యాబ్ సంస్థను ప్రారంభించిన మంత్రి కేటీఆర్

### పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్: విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికితీసి వారిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ఏర్పాటైన ఫౌండర్స్ ల్యాబ్ సంస్థను హైదరాబాద్ గ్రోత్ కారిడార్ కార్యాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న విద్యాసంస్థలు యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కాలేజీలలో ఈ సంస్థ కార్యకలాపాలు కొనసాగించనున్నది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ స్టార్టప్ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని రాష్ట్రంలో యువతను ఈ దిశగా ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఇప్పటికే టీ –హబ్, టీ– వర్క్స్, అగ్రి హబ్, వీ – హబ్ వంటి అనేక వేదికలను ఏర్పాటు చేసిందని తెలిపారు ఫౌండర్స్ ల్యాబ్ సంస్థ కాలేజీ స్థాయి నుండే విద్యార్థులను పారిశ్రామిక వెత్తలుగా తీర్చిదిద్దే విధంగా వారికి శిక్షణ అందించడం ఒక మంచి పరిణామం అన్నారు.

విద్యార్థులను ఉత్తమ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి ఏర్పాటైన ఫౌండర్స్ ల్యాబ్ సంస్థను ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ అభినందించడం జరిగింది. ఫౌండర్స్ ల్యాబ్ సంస్థ ఫౌండర్ సీఈఓ శకుంతల కాసరగడ్డ మాట్లాడుతూ ఫార్మా, అగ్రికల్చర్, మేనేజ్మెంట్ రంగాలను ఇంజనీరింగ్ రంగాలతో అనుసంధానం చేస్తూ సమాజానికి అవసరమైన అనేక ఆవిష్కరణలు విద్యార్థుల ద్వారా వెలికితీసే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో విద్యాసంస్థల మరియు ప్రభుత్వ సహకారంతో వారికి కావాల్సిన అన్ని అంశాల్లో సంస్థ పూర్తి సహకారం అందజేసి వారిని అత్యుత్తమ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని విధాలా సేవలను అతమ సంస్థ అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖా ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ IAS, ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, పైలెట్ రోహిత్ రెడ్డి మరియు సంస్థ డైరక్టర్ సత్య ప్రసాద్ పెద్దపెల్లి పాల్గొనడం జరిగింది.

## జవాన్‌పై దాడికి దిగిన ఐ మటన్ షాపు యజమాని



వరంగల్: రోడ్లపై మేకలను కోయడమే కాకుండా వాటి వ్యర్ధపదార్థాలను రోడ్లపైనే పడేయడంతో చుట్టుపక్కన ఉన్న స్థానికులకే కాకుండా ప్రయాణిస్తున్న ప్రజలందరికీ దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు ఈ విషయమై పలుమార్లు చెపిన కూడా వినకపోవడంతో మున్సిపల్ జవాన్ రాజు అనే వ్యక్తి వచ్చి అడగడంతో అతనిపై దాడికి దిగిన మటన్ వ్యాపారి హుస్సేన్ మిల్స్ కాలనీ పోలీసులను ఆశ్రయించి సదరు వ్యక్తి పై కేసు నమోదు చేశారు.

## బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలుగా సోమ లక్ష్మి



వరంగల్ (వాయిస్ టుడే): బహుజన్ సమాజ్ పార్టీవరంగల్ తూర్పు మహిళా కన్వినర్ గా పనిచేస్తున్న సోమ లక్ష్మి పార్టీ నిర్మాణననికీ, పార్టీని ప్రజల లోకి తీసుకుపోతున్న విధానాన్ని ,ఆమె కమిట్మెంట్ ను గుర్తించిన డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ రాష్ట్ర మహిళా కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారంగా సోమ లక్ష్మి ని వరంగల్ జిల్లా పార్టీ మహిళ అధ్యక్షురాలుగా తనను నియమించడం జరిగిందని ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ తెలియజేశారు. ఈ సందర్భంగా సోమ లక్ష్మి మాట్లాడుతూ తన నియమాకం పట్ల డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదములు ఆమె తెలిపారు.

పార్టీ కోసం తను చేస్తున్న కృషి నీ గుర్తించి రాష్ట్ర అధ్యక్షులకు తెలియజేసిన రాష్ట్రా ప్రధాన కార్యదర్శి మహిళ నాయకురాలు అనితారెడ్డి (అడ్వకేట్), రాష్ట్ర మహిళ నాయకురాలు నర్రా నిర్మల , ఉత్తర తెలంగాణా మహిళ ఇంఛార్జి అఖినేపల్లి శిరీష , వరంగల్ జోనల్ మహిళా కన్వినర్ కొల్లూరి రజిత , రాష్ట్ర కార్యదార్శులు మాదారపు రవి కుమార్ , దార్ల శివరాజ్ ,వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్ సుందర్ , జిల్లా మహిళ కన్వీ నర్ రాజేశ్వరి , జిల్లా ఉపాధ్యక్షులు పి. మల్లికార్జున్ గారికి, వరంగల్ తూర్పు ఇంచార్జి చిత్రపు పుస్పిత లయ ,వరంగల్ తూర్పు అధ్యక్షులు జన్ను భరత్ , అలాగే తనకు సహకరించిన రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, వరంగల్ తూర్పు నాయకులందరికి, మండల మహిళా కన్వీనర్స్ కు వరంగల్ తూర్పు ప్రజలకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వెంగళరావు నగర్ నుండి టిడిపి డివిజన్ అధ్యక్షురాలు ప్రశాంతి చౌదరి



జూబ్లీహిల్స్ జూలై 19 (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ టిడిపి పార్టీ ప్రెసిడెంట్గా నియమితులైన ప్రశాంతి చౌదరి. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో టిడిపి పార్టీ నీ బలపరిచి, జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి టిడిపి జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈరోజు నుండి ప్రతి టిడిపి కార్యకర్త ఇంటికి వెళ్లి కలుస్తానని, వెంగళరావు నగర్ డివిజన్లో త్వరలో టిడిపి జెండా స్థూపాలు ఏర్పాటు చేసి టిడిపి జెండాలు ఎగరవేస్తామని అన్నారు.

## ఇంటింటా ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు


మక్తల్, జులై 19 (వాయిస్ టుడే): మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూరు మండలం అవుసలోని పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హత్ సే హత్ జోడో కార్యక్రమంలో భాగంగా బుదవారం ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగిందని నారాయణపేట జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మరియు రాబోయే తరాలకు కాంగ్రెస్ పార్టీ చేయబోయే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల కు ప్రతి గడప గడపకు తెలియజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హైదరాంలో అవసలోనిపల్లి గ్రామానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అవసరలోని పల్లి గ్రామానికి 450 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసింది కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు నాగరాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ప్రజలు ,పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని దండుగ చేసిన పాపం కాంగ్రెస్‌దే!

### రేవంత్ రెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు

### కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డ రైతాంగం

### తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత సిఎం కేసీఆర్‌దే: ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి




పరకాల (వాయిస్ టుడే) వ్యవసాయం అంటేనే తెలియని వ్యక్తి రేవంత్ రెడ్డి.ఆయన కరెంట్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్. రైతులకు ఉచిత కరెంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ,పరకాల నియోజకవర్గం నడికుడ మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.ఒకప్పుడు కరెంటు కష్టాలకు కారణమే కాంగ్రెస్! అసమర్థ, దుష్ట పాలన వల్ల రైతులు ఆరోజుల్లో అరిగోస పడ్డారు. అందుకే ఆ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారు. అయినా ఇంకా బుద్ధిరాలేదు. రేవంత్ రెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. వ్యవసాయానికి కేవలం 3 గంటల కరెంటు చాలట. ఒక గంట కరెంటుతో ఒక ఎకరం పారించవచ్చట. వ్యవసాయం గురించి తెలిసినోడు మాట్లాడే మాటలేనా? కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలతో రైతులు నవ్వుకుంటున్నారు. నవ్వులపాలైన ఆ పార్టీని పాతాళంలో పాతి పెట్టాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు.


కాళేశ్వరం వంటి గొప్ప ప్రాజెక్టులు కట్టి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సిఎం.కేసీఆర్ అన్నారు. కోతలులేని నాణ్యమైన కరెంట్ అందిస్తే పంటలుబాగా పండి, రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. రైతుల పండించిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రాష్ట్రంలో రైతును రాజును చేసిన ఘనత సీఎం కెసిఆర్ కే దక్కుతుందన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మగౌరవం పెరిగిందని,భూముల విలువలు పెరిగాయని, ఆ విధంగా అనేక చర్యలను సీఎం కెసిఆర్ తీసుకున్నారని ఎమ్మెల్యే వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎరువులకోసం చెప్పులు లైన్లో పెట్టె పరిస్థితి ఉండేది..నేడు ఆ పరిస్థితి లేదు.కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు చాలంటది..బిజెపి మోటార్లకు మీటర్లు పెడతా అంటుంది..ప్రజలారా తస్మాత్ జాగ్రత్త..ఆదమరిస్తే అరిగోస పడుతారు..నిత్యం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే కేసీఆర్ వెంట నిలబడాల్సిన సమయం వచ్చింది.తెలంగాణ రాష్ట్రంపై విషం జిమ్ముతున్న కాంగ్రెస్,బిజెపి పార్టీలను రాష్ట్రం నుండి తరిమికొట్టాలి.

స్థానిక రైతులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి వ్యవసాయం గురించి తెలియదని,మూడు గంటల విద్యుత్ చాలని చేసిన వాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకుని రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేకుంటే గ్రామాలలో కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతు బంధు సమితి అధ్యక్షుడు, సభ్యులు,మార్కెట్, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, బి.ఆర్. ఎస్. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి బందు లబ్దిదారులు ఎవరు..?

– పవన్ కుమార్‌రెడ్డి (టీం రాగిడి లక్ష్మ రెడ్డి)

ఉప్పల్: జూలై 19:(వాయిస్ టుడే న్యూస్): ఈ బి సి బంధు ని ఈ నెలా అనగా 15వ తేది జులై 2023 న మొదటి విడతన ఇస్తునట్టు తెలిపారు. ఈ యొక్క మొదటి విడతలో ఉప్పల్ నియోజికవర్గం లో ఎంత మంది బి సి లకు ప్రయోజనం కలిగిందో మన యొక్క ఉప్పల్ శాశన సభ్యులు బేతి సుభాష్ రెడ్డి శ్వేతా పత్రం విడుదల చేయాలి అని మేము డిమాండ్ చేస్తున్నం. ఎందుకు అంటే దళిత బంధు లో యే విధముగా శాశన శభ్యుల అనుచరులకు మేలు జరిగిందో అదే విధంగా బి సి బంధు లో కూడా వారి యొక్క అనుచరులకు మరియు బి ఆర్ ఎస్ కార్యకర్తలకు మేలు జరిగింది అని మేము భావిస్తున్నాము ఈ కార్యక్రమంలొ టీం రాగిడి లక్ష్మ రెడ్డి సభ్యులు రాకేష్, క్రాంతి కుమార్, శ్రీపాల్, సాయి కుమార్ , గౌతమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీ రవిచంద్ర కళ చేసిన సేవలు మరువలేనివి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, జులై 19(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ బీఆర్ఎస్ నాయకురాలు కీ.శే. రెడ్డి రవిచంద్ర కళ దశ దినకర్మకు బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో పార్టీకోసం ఆమె చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు. ఆమెలేని పార్టీలో మహిళాలోకానికి తీరనిలోటని తెలిపారు.ఈ కార్యక్రమం లో కూకట్పల్లి బి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా, కే పి హెచ్ బి కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు, పార్థురి గోపి, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన న్యాయవాదులు

కూకట్ పల్లి: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ తన్నీరుశ్రీరంగరావు పై రేవంత్ రెడ్డి చేసిన అణిచిత వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయవాదులు. రేవంత్ రెడ్డి గాంధీభవన్ లో న్యాయవాదులు ప్లీడర్లు, చెట్టుకింద గొడుగులు,అంటూ చేసిన వ్యాఖ్యలు న్యాయవాదుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆగ్రహం ఓటుకు నోటు కేసులో న్యాయవాదులే వాధిస్తున్నారని గుర్తించుకో నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు రేవంత్..కబడ్ధార్ అని హెచ్చరించారు. న్యాయవాదులకు వెంటనే క్షేమాపన చెప్పాలని లేనిచో న్యాయవాదుల ఆగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరించిన న్యాయవాదులు.

## 20న పండుగ సాయన్న విగ్రహ స్థల ఖరారు సమావేశం

మక్తల్, జులై 19 (వాయిస్ టుడే): పట్టణ కేంద్రం ముదిరాజ్ భవన్ లో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకర సంఘం అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు వల్లంపల్లి శివశంకర్ మాట్లాడుతూ . ముదిరాజుల ఆరాధ్య దైవం, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగోళ్ల సాయన్న విగ్రహ స్థల ఖరారుపై.ముదిరాజ్ భవనంలో గురువారం ఉదయం 9 గంటలకు తుది సమావేశం ఏర్పాటు చేయబడింది. ముదిరాజ్ బంధువులందరూ సరైన సమయానికి హాజరై, విగ్రహ ఏర్పాటుకోసం పెద్ద సంఖ్యలో కలిసి రావాలని మనవి. ముదిరాజ్ మఖ్తల్ మండల నూతన కమిటీ ఎంపిక.పట్టణంలోని ముదిరాజ్ భవనంలో గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. ఎన్నికకు జిల్లా నాయకులు సరాఫ్ నాగరాజ్ ముదిరాజ్ హాజరుకానున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ నేతలు, యువకులు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరై నూతన కమిటీ ఎంపికలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జర్నలిస్ట్ కమిటీ సభ్యులు మక్తల్ నియోజకవర్గం మత్స్య పరిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.



## పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బీసీలు, రైతుల వ్యతిరేక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్న: ఎంపీ రవిచంద్ర

### బీఆర్ఎస్ బీసీ ప్రజాప్రతినిధుల సమావేశం

### మంత్రులు తలసాని,గంగుల,గౌడ్, ఎంపీలు పాటిల్,బడుగులతో కలిసి హాజరైన వద్దిరాజు

హైదరాబాద్: పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అవలంభిస్తున్న బీసీలు,రైతుల వ్యతిరేక వైఖరిని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం (ఆర్ఎస్ఎస్)లో పనిచేసిన,వంటినిండా ఆ భావజాలం కలిగి ఉన్న ఆయన మొదటి నుంచి కూడా బీసీలు అంటే చిన్నచూపు అన్నారు.రేవంత్ ఇటీవల రైతులు,బీసీలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల్ని ఖండిస్తూ బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశమయ్యారు.ఎంపీ రవిచంద్ర మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్,గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్,తన సహచర ఎంపీలు బడుగుల లింగయ్య యాదవ్,బీ.బీ.పాటిల్, అసెంబ్లీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్,ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్,కాలేరు వెంకటేష్ తదితరులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, తమ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తే బీసీలు సహించరని,తగురీతిలో బుద్ధి చెబుతారన్నారు. మహోద్యమాన్ని నడిపించి సాధించిన ప్రత్యేక రాష్ట్రాన్ని అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేస్తున్న మహానేత,ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు సబ్బండ వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతునిస్తున్నారన్నారు.

## ఆశాజనకంగా వ్యవసాయం

హైదరాబాద్: ఆలస్యమైనా వర్షాలు సాగుకు సహకరిస్తున్నాయి. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి .. వరి నాట్లు జోరందుకున్నాయి. గోదావరి పరివాహక ప్రాంతం, కృష్ణా పరివాహక ప్రాంత సాగునీటి లభ్యతపై ఇప్పటికే ఒకసారి సీఎం గారు ఉన్నతస్థాయిలో, రెండు సార్లు శాఖ తరపున సమీక్ష చేశాం . క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించాలి. ముఖ్యంగా స్వల్పకాలిక పంటల సాగుపై చైతన్యం చేయాలి. శాస్త్రవేత్తల సూచన ప్రకారం కంది, పత్తి పంటలను మరో వారం రోజుల వరకు విత్తుకోవచ్చు. మొక్కజొన్న పంట సాగుకు ఈ వర్షాలు ఈ నెలాఖరు వరకు అనుకూలం ఇదివరకే వరి నారు అందుబాటులో ఉన్న రైతులు ఈ అదును నేపథ్యంలో వెంటనే నాట్లు పూర్తి చేసుకోవాలి.

నేరుగా విత్తుకునే స్వల్పకాలిక వరి రకాలపై దృష్టి సారించాలి. దీనిమూలంగా పంట ఖర్చులు, సాగు కాలం కలిసి వస్తుంది . రైతులకు అవసరం అయిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. నిన్నటి వరకు కురిసిన వర్షాలతో రాష్ట్రంలో వర్షపాతం సాధారణ స్థాయికి చేరుకున్నది. వాతావరణ శాఖ సూచనల ప్రకారం మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నది

తెలంగాణ 32 జిల్లాలలో ఆయిల్ పామ్ సాగుకు సానుకూల పరిస్థితులు ఉన్నాయి. ఈ ఏడాదిలో కొత్తగా వచ్చిన ఐదు జిల్లాలతో కలిపి 2.30 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం గత ఏడాది అధిక వర్షాల మూలంగా ఆయిల్ పామ్ సాగుకు ఆటంకాలు

ఈ ఏడాది అన్నీ సానుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయి ఇప్పటికే 11 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం పూర్తి 75 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటు కోవడానికి ఆన్ లైన్ రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీనికి సంబంధించి రైతులకు అందాల్సిన రాయితీలన్నీ అందుబాటులో ఉన్నాయి. అధికారులు ఆయిల్ పామ్ సాగుకు రైతులను మరింత ప్రోత్సహించాలి. నూతనంగా ఆయిల్ పామ్ సాగుకు ఎంపిక చేసిన జిల్లాలలో వెంటనే ఇతర జిల్లాల నర్సరీల నుండి మొక్కలు ఇచ్చి వెంటనే నాట్లు వేయించాలి. రాష్ట్రంలో ఈ ఏడాది ఇప్పటికి 65 లక్షల ఎకరాలలో వ్యవసాయ, ఉద్యాన పంటల సాగు. హైదరాబాద్ సచివాలయంలోని వ్యవసాయ శాఖా మంత్రి కార్యాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు, హాజరైన వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ప్రత్యేక కమీషనర్ హన్మంతు కొండిబ, అదనపు సంచాలకులు విజయ్ కుమార్, అగ్రోస్ ఎండీ రాములు, ఉద్యాన శాఖ జేడీ సరోజిని తదితరులు

# వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం

కామారెడ్డి జిల్లా:జులై 19(వాయిస్ టుడే ప్రతినిధి): ఎన్నికల జాబితాలో తప్పులు లేకుండా చూడవలసిన భాద్యత రాజకీయ పార్టీల ప్రతినిధులపై ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆగస్టు 26,27, సెప్టెంబర్ 2,3 తేదీలలో ఓటర్ల నమోదుకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉన్న వారికీ తెలియజేయవచ్చని సూచించారు. అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్ళు నిండిన యువతి,యువకులు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారు చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారమందించాలని కోరారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజక వర్గాలలో అన్ని రకాల దరఖాస్తులు కలిపి 40 వేలు వచ్చాయని, వాటిని పరిశీలిస్తున్నామని అన్నారు.



ఫారం-8 ద్వారా ఓటర్ల చిరునామాలో మార్పులు, చేర్పులు ఉంటే చేసుకోవచ్చని సూచించారు. ఎలక్ట్రానిక్ యంత్రాలపై ఎలాంటి అపోహలు ఉండవద్దని సూచించారు. 10 శాతం యంత్రాలను గ్రామ స్థాయిలో అవగాహన కోసం వినియోగిస్తామని అన్నారు. ఓటర్ల జాబితాలో బోగస్ ఓటర్లు లేకుండా చూడవలసిన భాద్యత మీపై ఉందని అన్నారు. బూతు స్థాయి అధికారులు గరుడ యాప్ లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొంది కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాత ఓటరు జాబితా నుంచి వారి పేర్లను తొలగించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.ఎల్.ఓ. లకు సహకరించాలని కోరారు. 2023 ఆగస్టు 21, న ఓటర్ల ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించబడుతుందని, అక్టోబర్ 4 న తుది ఓటర్ల జాబితా విడుదల అవుతుందని, ఆ జాబితా ప్రకారమే వచ్చే ఎన్నికలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, నరేందర్, సురేష్, అనిల్ కుమార్, ఖాసీం అలీ, బాల్ రాజు, ఎన్నికల పర్యవేక్షకుడు సాయి భుజంగ రావు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ యం.పి జువ్వాడి చొక్కా రావు శతజయంతి ఉత్సవాలు





కరీంనగర్ టౌన్, జూలై 19 ( వాయిస్ టుడే): దివంగత మాజీ పార్లమెంటు సభ్యులు జువ్వాడి చొక్కా రావు శత జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,వైద్యులు అంజన్ కుమార్, రహమతు హుస్సేన్, మేనేని రోహిత్ రావు, వెన్న రాజమల్లయ్య, మడుపుమోహన్ పాటు పలువురు నాయకులు హాజరై చొక్కా రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.అనంతరం నగరంలోని ఒకటవ ఠాణ లోని చొక్కారావు చౌక్ వద్ద నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై చొక్కా రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీతి, నిజాయితీకి మారుపేరుగా ఉన్న చొక్కా రావు పార్లమెంటు సభ్యులుగా, శాసనసభ్యులుగా ఉన్న సమయంలో కూడా కార్లలో తిరగకుండా సామాన్యుడిగా ఆర్టీసీ బస్సులలో తిరిగే వారని, చొక్కా రావు మూడు పర్యాయాలు ఎంపీగా 10 శాఖలకు మంత్రిగా, తెలంగాణ ప్రాంత అభివృద్ధి కమిటీ చైర్మన్ గా పనిచేసి ఆ పదవులకే వన్నె తెచ్చినారని, విలువలతో కూడిన రాజకీయం చేసిన వారిని ఆదర్శంగా తీసుకొని మేమంతా వారు చూపిన బాటలో నడుస్తామని, వారి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు.నగరంలోని కారా?నా గడ్డ వృద్ధులు వికలాంగుల ఆశ్రమంలో కాంగ్రెస్ నాయకులు రోళ్ళ సతీష్ ఆధ్వర్యంలో చొక్కా రావు జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్, రహమత్ హుస్సేన్, డీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మెనేని రోహిత్ రావు తదితరులు హాజరై, కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు బ్రెడ్డు రాగిజావ పంపిణీ చేశారు.కాంగ్రెస్ నాయకులు మెనేని రోహిత్ రావు ఆధ్వర్యంలో ఇరుకుల్ల పద్మనాయక ఓల్డ్ ఏజ్ హోమ్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతోపాటు ఇరుకుల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. 31వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు రేగొండ సందీప్ ఆధ్వర్యంలో వీర బ్రహ్మేంద్ర స్వామి అనాధ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది.29వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు యం. డి.ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వైద్యులు అంజన్ కుమార్, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ఏ మోసిన్ హాజరై అంగన్ వాడీ కేంద్రంలో వేయింగ్ మిషన్, పలకలు, పెన్నుల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాలలో బీసీ, ఎస్టీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు, పులి ఆంజనేయులు గౌడ్, బానోతు శ్రావన్ నాయక్, కొరివి అరుణ్ కుమార్,సిరాజు హుస్సేన్, కుర్ర పోచయ్య,గంగుల దిలీప్ కుమార్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, సిరిపురం నాగప్రసాద్, బి కొండ శేఖర్, పరదాల లింగమూర్తి పాల్గొన్నారు.



## వరి నాట్లు వేసే మహిళలతో కలిసి నాట్లు వేసిన ఎమ్మెల్యే సుంకే

కరీంనగర్ రూరల్, జూలై 19 ( వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లింగంపల్లి గ్రామం వరి నాట్లు వేస్తున్న మహిళలు పాట పాడి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన మహిళలు పథకాలను సైతం పాటల రూపంలో వినిపించిన నాట్లు వేసిన మహిళలు వర్షంలో సైతం పొలాల దగ్గరికి వెళ్లి 24 గంటలు కరెంటు ఇచ్చే కేసీఆర్ కావాలా మూడు గంటలు కరెంటు ఇస్తే చాలు అన్న రేవంత్ రెడ్డి కావాలా అని పంట పొలాల్లో నాట్లు వేస్తున్న మహిళల దగ్గరికి వెళ్లి అడిగిన ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ వారు 24 నాలుగు గంటలు ఇచ్చే కేసీఆర్ కావాలి మళ్ళీ కేసీఆర్ గెలవాలి మాకు పెన్షన్లు ఇస్తుండు రైతుబంధు ఇస్తుండు రైతు బీమా ఇస్తుండు కల్యాణ లక్ష్మి ఇస్తుండు అసరా పెన్షన్ ఇస్తుండు 24 గంటలు నాణ్యమైన కరెంటు ఇస్తుండు అలాంటి కేసీఆర్ కావాలి కానీ 24 గంటల కరెంటు వద్దు 3 గంటలు సరిపోతాయ్ అన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ను ఓడించి తిరుతాము అని నాట్లు వేస్తున్న మహిళలు అన్నారు మరియు కాంగ్రెస్ వాళ్లు ఊర్లో కి వస్తే తిరగనియమని నాట్లు వేస్తున్న మహిళలు అన్నారు.

## వాసవి ఆలయంలో అధిక శ్రావణమాస పూజలు ప్రారంభం



మక్తల్ జులై 19 (వాయిస్ టుడే) మక్తల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అవికాశ్రవణమాసం పురస్కరించుకొని 33 రోజులపాటు పారాయణం నిర్వహించనున్నట్లు జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, జిల్లా కోశాధికారి అగ్లర్ రేఖ తెలిపారు. ఈ సంవత్సరం అధికశ్రవణమాసం రావడంతో 33 రోజులపాటు విష్ణు పారాయణం, అమ్మవారి పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొత్త విజయ, బొరిశెట్టి పద్మ, సరళ, సుజాత, దేవి , ఉమ, కల్పన, పొర్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రహ్మనులకి హక్కులు కల్పించాలి: గుంజపడుగు హరిప్రసాద్

వీణవంక, జూలై 19 ( వాయిస్ టుడే): వీణవంక మండల నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షుడు నారాయణదాసు కార్తీక్ ఆద్వర్యంలో జరిగిన నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ హాజరై మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నప్పటికి గతంతో పోలిస్తే ఇప్పుడిప్పుడే సమాజం ఒక చైతన్యంతో ముందుకు కదులుతున్నారని నాయీబ్రాహ్మణ కులవృత్తిని కార్పొరేట్ సంస్థలు వృత్తి దోపిడికి చేస్తున్నాయని. ఈమధ్యనే ప్రభుత్వ సంస్థలలో రజకులకు వృత్తిపై హక్కును కల్పిస్తూ జీవో ఇచ్చినట్లు నాయీబ్రాహ్మణులకు కూడ దేవాలయాలలో మరియు ఈ కులవృత్తి పైన మాకు పేటెంట్ హక్కును కల్పించాలని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ప్రభుత్వాన్ని కోరుతుందని వారు అన్నారు.నాయీబ్రాహ్మణ కులస్తులు మాత్రమే వృత్తిని చేసే విధంగా మరే ఏ ఇతర కులాల వారు క్షౌరవృత్తి లోకి ప్రవేశించకుండా నిరోధించి నాయీబ్రాహ్మణులకు సామాజిక వృత్తిపరమైన హక్కును కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని వారు అన్నారు. ఈడిమాండ్ మీదనే త్వరలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాయీబ్రాహ్మణులలో చైతన్యం తీసుకురావడం కోసం తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక చేసి నాయీబ్రాహ్మణులను ఏకం చేస్తామని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.మొదటినుండి కూడ నాయీబ్రాహ్మణులను రజకులను సమాన దుస్థితితో చూసే ప్రభుత్వాలు, వృత్తి భద్రత కల్పించే విషయంలో మాత్రం రజకులకు ఒక న్యాయం నాయీబ్రాహ్మణులకు మరో న్యాయం చేయడం తగదని వారున్నారు రజకులకు ఏ వృత్తి భద్రత కల్పించినారో నాయీబ్రాహ్మణులకు కూడ అలాంటి వృత్తి భద్రత కల్పిస్తేనే నాయీబ్రాహ్మణ సమాజం ముందుకు పోతుందన్నారు.వృత్తి భద్రతా కోసం, అదేవిధంగా దేవాలయాల ఉద్యోగుల పర్మినెంట్ కోసం, ఆలయాలలో పాలకవర్గం లలో విధిగా ఒక నాయీబ్రాహ్మణుడు సభ్యుడిగా ఉండాలనే నిర్ణయం కోసం, తలనీలాల మీద వచ్చే ఆదాయాన్ని నాయీబ్రాహ్మణులకు ఖర్చు పెట్టాలనే ఇలాంటి డిమాండ్ల మీద త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నాయీ బ్రాహ్మణులను తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక ఆద్వర్యంలో ఏకం చేస్తామని వారు అన్నారు.అదేవిధంగా నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ కు ఒక పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి దాని ద్వారా నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.నాయీబ్రాహ్మణులందరూ కలిసికట్టుగా ఒకరికి ఒకరు చేయూత నిచ్చుకుంటూ కులం పట్ల కుల సంఘం పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ప్రతి జిల్లాలో మరియు మండలాలలో నాయీబ్రాహ్మణ సంఘ భవనాల నిర్మాణానికి ఎక్కడి వారు అక్కడ కృషిచేసి నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి బాటలు వేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయీబ్రాహ్మణ అధ్యక్ష కార్యదర్శులు నారాయణదాసు కార్తీక్, తూముల శ్రవణ్, జిల్లా నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు జంపాల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు శ్రీరాముల రమేష్, శ్రీరాముల బాల సురేందర్, గర్శకుర్తి రాజశేఖర్, శ్రీరాముల రమేష్, స్వయంకృషి గడ్డం వీరేందర్, నారాయణదాసు మహేందర్, బండారి శ్రీనివాస్, కొత్తగట్టు చక్రపాణి, తూముల శ్రీనివాస్ పాల్గొన్నారు.







## ఒకే దేశం - ఒకే చట్టం యూనిఫాం సివిల్ కోడ్ మద్దతు ర్యాలీ

### బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా:జులై 19(వాయిస్ టుడే ప్రతినిధి) యూనిఫాం సివిల్ కోడ్ మద్దతుగా బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో నేడు కామారెడ్డి పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ CSI గ్రౌండ్ నుండి ప్రారంభమై నిజాం సాగర్ చౌరస్తా, కమాన్ మీదుగా సుభాష్ రోడ్, JPN రోడ్, సిరిసిల్ల రోడ్, ఇందిరా చౌక్, స్టేషన్ రోడ్ ల మీదుగా తిరిగి బస్ స్టాండ్ వద్దకు చేరుకొని ముగించడం జరిగింది. కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ UCCపై అపోహలు పెట్టుకోవద్దని, వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశ పెట్టబోయే UCC బిల్లుకు పూర్తి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ రోజు ర్యాలీకి మద్దతుగా వచ్చిన పుర ప్రముఖులు ధన్యవాదాలు అని అన్నారు. UCCతో వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాలలో దేశ పౌరులందరికీ ఒకే చట్టం వస్తుందనీ అన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా కొత్త చట్టం తెస్తున్న కేంద్ర ప్రభుత్వానికి అందరం మద్దతుగా ఉండాలనీ అన్నారు. ఈ చట్టం వల్ల ముస్లిం లకి, క్రైస్తవులకు, సిక్కులకు, జైనులకు ఇలా ఏ ఒక్కరికీ ఎలాంటి నష్టం లేదని అన్నారు. కొన్ని పార్టీలు మైనారిటీలను ఓటు బ్యాంకుగా చూస్తే మోది ప్రభుత్వం వారిని అందరితో సమానంగా చూస్తుందనీ అందుకే అందరికీ ఒకే చట్టం అందుబాటులోకి తీసుకువస్తుందని అన్నారు.



## మొక్కలు నాటిన కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్

### త్వరలోడివిజన్లోని ప్రతి ఇంటికి పూల, పండ్ల మొక్కలు

కరీంనగర్ టౌన్, జూలై 19 ( వాయిస్ టుడే): కరీంనగర్ నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లిలో స్థానిక కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ మెయిన్ రోడ్ పక్కన మొక్కలు నాటారు. మొక్కల సంరక్షణ కోసం చుట్టూ ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున డివిజన్లో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. డివిజన్ పరిధిలోని మెయిన్ రోడ్ ప్రాంతంలో విరివిగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో త్వరలో డివిజన్లోని ప్రతి ఇంటికి పూల ,పండ్ల మొక్కలను పంపిణీ చేయనున్నట్టు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.




## రోప్ బ్రిడ్జి కింద కొట్టుకుపోయిన చెక్ డ్యాంల సంగతేంది

### మేయర్‌తో సహా మెజార్టీ కార్పొరేటర్‌లు గత పాలక వర్గాలలో ఉన్నవారే వారంతా అవినీతిపరులేనా

కరీంనగర్ టౌన్, జూలై : 19 ( వాయిస్ టుడే): కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అల్యుమినియం ఫ్రేములు అమ్ముకుంటారని తీగల వంతెన మీద తీగలు అమ్ముకుంటారని వాఖ్యలు చేసిన మంత్రి మాటలను నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరా చౌక్ వద్ద కూడలి అభివృద్ధి పేర మీరు చూపిస్తున్న ఖర్చు ఒకకోటి ముప్పై లక్షలు ఆ డబ్బులతో అల్యూమినియం ఫ్రేమ్ లు కాదు బంగారు పూతతో ఫ్రేములు పెట్టొచ్చు మొదలు దీని సంగతి చెప్పండి అని అదేవిధంగా రోప్ బ్రిడ్జి కింద కొట్టుకుపోయిన చెక్ డ్యాంల సంగతేందని ప్రశ్నించారు.రోడ్లు వెడల్పు చేసింది కాంగ్రెస్ హాయంలోనే అని మీరు అభివృద్ధి పేరు మీద రోడ్లను కుదించి వేస్తున్నారని,పాత సర్కస్ గ్రౌండ్ కు చరిత్ర ఉండేదని దాన్ని కమర్షియల్ గా మార్చి,మల్టీ పర్పస్ స్కూలుకు ఆట స్థలం లేకుండా చేసిన ఘనత మీదని ఎద్దేవా చేశారు.బాహ్యవలయం రోడ్లు గాని స్టేడియంగాని పాస్ పోర్ట్ ఆఫీస్ గాని కాంగ్రెస్ హాయంలో జరిగినవి కావా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ హాయంలో అండర్ గ్రౌండ్ పనులు జరిగినవి కాబట్టే స్మార్ట్ సిటీ హొదాకు అర్హత సాధించిందన్న సంగతి తెలిసి కూడా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే ఎలా కమలాకర్ గారు అని ఎద్దేవా చేశారు.నగరం నడిబొడ్డున ఉన్న 49,51 డివిజన్ లను నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సబబు అని మీ పార్టీలో ఆధిపత్య పోరుకు ప్రజలను బలి చేయడం భావ్యమా అని నరేందర్ రెడ్డి అన్నారు. గత ముప్పై సంవత్సరాలుగా పాలకవర్గాలలో ఉన్న వారే ఇప్పుడున్న మేయర్ మెజార్టీ కార్పొరేటర్లు అని మరి మీరు మాట్లాడినవన్ని వారికి వర్తిస్తాయి కదా వారంతా అవినీతి పరులనా మీ ఉద్దేశ్యం అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.విలేఖరుల సమావేశంలో దన్న సింగ్,కుర్ర పోచయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,షబానా మహమ్మద్,ముల్కల కవిత,మామిడి సత్యనారాయణ రెడ్డి,షేక్ శేహెన్శ,అన్నే జ్యోతిరెడ్డి,నదీమ్,అష్రాఫ్ ఖురేషి, మహమ్మద్ భారీ,కమల్,తమ్మడి ఎజ్రా పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కృషి: ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్: ఎల్బీనగర్ నియోజకవర్గం దివ్యాంగులతో బుధవారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బారాస ప్రభుత్వమే నని వెల్లడి. కార్యక్రమానికి హాజరైన 500 మంది దివ్యాంగులు. వర్షంలో సైతం సమస్యల పరిష్కారం పై చర్చించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దివ్యాంగులు మరియు సంబంధిత అధికారులు దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బారాస ప్రభుత్వమేనని, ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగుల సంక్షేమానికి మరింత కృషి చేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం దివ్యాంగులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో సంబంధిత ఉన్నత అధికారులు పోలీస్ శాఖతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వారితో బుధవారం రోజుముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. ఇటీవల 3016 ఉన్న దివ్యాంగుల పింఛన్ 4016 కు సీఎం కేసీఆర్ పెంచడం హార్షణీయమని ఆయన అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బారాస ప్రభుత్వం మేనని ఆయన అన్నారు. డబల్ బెడ్ రూమ్ లో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించిందని తెలిపారు. అన్ని సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు ప్రత్యేకంగా కోట కేటాయించడం జరిగిందని అన్నారు.



అర్హులైన దివ్యాంగులు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులకు ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పలు పథకాలలో దివ్యాంగులకు ఇచ్చిన తరువాతనే మిగతా వారికి అందజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. దళితుల్లో దివ్యాంగులైన వారు ఉంటే వెంటనే దళిత బంధు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డబల్ బెడ్ రూమ్ కు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు తన దృష్టికి తీసుకొస్తే వారికి డబల్ బెడ్ రూమ్ వచ్చే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడతానని తెలిపారు. 2016 చట్టం ప్రకారం దివ్యాంగులకు రావలసిన న్యాయమైన కోటాను తన నియోజకవర్గ పరిధిలో అమలు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. సంక్షేమ పథకాలతో పాటు నామినేటెడ్ పోస్టుల్లో సైతం దివ్యాంగులకు అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. త్వరలో దివ్యాంగులు, సంబంధిత అధికారులతో కలిసి ఒకరోజు వర్క్ షాపు నిర్వహించేందుకు కృషి చేస్తానని, దివ్యాంగుల చట్టంపై కూడా అందరికీ అవగాహన కల్పించేందుకు సైతం కృషి చేస్తానని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి దివ్యాంగులకు హామీ ఇచ్చారు. దివ్యాంగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు దివ్యాంగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాజేశ్వర్ రెడ్డి, విక్రాంత్,రాజేష్, బలరాం,అశ్విని కుమారి,హయత్ నగర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు మద్దెల గంగారాం, చెరుకు నాగభూషణం, అందే రాంబాబు, నారా నాగేశ్వరరావు, పూల నాగరాజు, వంశరాజ్ రామచందర్, వేణు, కోటి, శ్రీనివాస్, విద్య, సుజాత, విజయ, స్వప్న, అనసూయ గార్లు తదితరులు పాల్గొన్నారు.




## పెంచిన మెస్ చార్జీలను అమలు చేయాలి

### పిడిఎస్ యు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్

నిర్మల్: జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని బుధవారం స్థానిక భగత్ సింగ్ భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సింగర్ వెంకటేష్ మాట్లాడుతూ. సంక్షేమ హాస్టల సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీ సాక్షిగా మెస్ చార్జీలు పెంచిన కేసీఆర్ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పెంచిన మెజార్జిల జీవోలను విడుదల చేయలేదు అన్ని అన్నారు అది కాక ఇప్పుడు ఉన్నటువంటి మెను నుంచి పాలు పెరుగు తగ్గించడం అనేది చాలా బాధాకరమని. అన్నారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని. వర్షాకాలం హాస్టల్లో వర్షం పడితే విద్యార్థులంతా ఒకే చోటుకు వచ్చే పరిస్థితి ఉంది. కావున విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనియెడల ప్రగతిశీల. ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు దిగంబర్,నవీన్ రాజేష్, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ చొక్కారావు జయంతి వేడుకలు

### కాంగ్రెస్ నేత మేనేని రోహిత్ రావు ఆధ్వర్యంలో



కరీంనగర్ జూలై 19(వాయిస్ టుడే )మాజీ ఎంపీ జువ్వాడి చొక్కారావు శత జయంతి సందర్భంగా కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ నాయకులు మేనేని రోహిత్ రావు ఆధ్వర్యంలో ఇరుకుల్ల గ్రామంలోని పద్మనాయక వృద్ధాశ్రమంలో వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఇరుకుల్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలో విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేస్తూ కాసేపు స్కూల్ యాజమాన్యం మరియు పిల్లలతో స్కూల్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేనేని రోహిత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రజా సేవకుడి కరీంనగర్ ప్రజలకు ఎంతగానో సేవ చేసిన ఘనత చొక్కారావు అని ప్రశంసించారు. ఎంతో మంది నేటి తరం కాంగ్రెస్ నాయకులకు ఆదర్శంగా నిలిచిన అయన ఎంపీ ఎమ్మెల్యే కార్మిక శాఖ మంత్రి ఎన్నో ప్రధానమైన పదవుల్ని చెప్పట్టి కరీంనగర్ జిల్లాకే తలమాణికంగా నిలిచారాని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇరుకుల్ల గ్రామ శాఖ అధ్యక్షులు కాశిపాక రాకేష్, ఎగుర్ల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు జగ్గాని కనకయ్య, కిసాన్ కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్యాల రాజా గౌడ్, దుర్శేడ్ గ్రామ అధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్, పడాల శ్రీనివాస్, చామనపల్లి గ్రామ అధ్యక్షులు దీకొండ శంకరయ్య, కొత్తపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బూస ప్రశాంత్ యాదవ్, చర్లభూత్కూర్ గ్రామ అధ్యక్షులు బుర్ర నారాయణ గౌడ్, రాజా గౌడ్, సాయి తేజ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై సమీక్ష లేని విద్యా రంగాలను భ్రష్ట పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్



నిర్మల్: బుధవారం జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం భవనంలో భారత విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ హాజరై విద్య రంగ సమస్యలపై మాట్లాడడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతున్నది కనీసం అకాడమీకు ప్రారంభమై ఇన్ని రోజులు గడుస్తున్న విద్యారంగంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయని విద్యాశాఖ మంత్రి మరియు ప్రభుత్వం సమీక్ష చేయకపోవడం వలన విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా అనేక సమస్యల వలయంలో చదువుతున్న పరిస్థితి కనిపిస్తున్నది ఎన్నికల పట్ల ఉన్న శ్రద్ధ కనీసం విద్యారంగం పైన లేకపోవడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి బాసర త్రిబుల్ ఐటీ లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని గొప్పలు చెప్పిన ఐటీ శాఖ మంత్రి కనీసం స్పందించకపోవడం మరియు అక్కడున్న సమస్యలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకోకుండా కాలం గడుపుతున్నరని పడ్డారు త్రిబుల్ ఐటీ లో విద్యార్థులు మానసికంగా గురై ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకుంటున్నా కనీసం వారికి మనోధైర్యం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం చేతకాకుండా వ్యవహరిస్తున్నారు తక్షణమే బాసరలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని హెచ్చరించారు అదేవిధంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పీజీ కళాశాలలో కోర్సులు ఎత్తివేసే కుట్ర పొందుతున్నారు కావున ఆ కళాశాలలో సైన్స్ ఆర్ట్స్ కోర్సులను ప్రవేశపెట్టి తరగతులు నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్వహించాలని అన్నారు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులకు తాగడానికి మంచినీరు మూత్రశాల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కొన్ని పాఠశాలలో సరిపోరా ఉపాధ్యాయులు లేని పరిస్థితి ఉంది కావున అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి మరియు సంక్షేమ రంగాన్ని అభివృద్ధి చేస్తామని గొప్పలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసం మెచ్చర్జీలు పెంచకపోవడం పెంచినట్టు ప్రకటించిన మెను చార్జీలు ఇప్పటివరకు కూడా జీవోను ప్రకటించకపోవడం దేనికి సంకేతం అని మండిపడ్డారు పేద విద్యార్థులంటే రాష్ట్ర ప్రభుత్వానికి చిన్న చూస్తున్నారు కస్తూర్బా గాంధీ పాఠశాలలో అనేక సమస్యలు ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం గురుకులాలు సంక్షేమ హాస్టల్లు అద్దె భవనంలో ఉన్న వాటికి సొంత భవనాలు నిర్మించాలి మరియు మౌలిక వసతులు కల్పించాలి పెండింగ్లో ఉన్న మెస్ బకాయిలు విడుదల చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి అదేవిధంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని మరియు దూర ప్రాంతంలో విద్యార్థులకు ఉచిత బస్స సౌకర్యం కల్పించాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో రెండు జతల యూనిఫార్మ్ మరియు పాఠ్యపుస్తకాలు తక్షణమే అందించాలి ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలి స్వీపర్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు, రెండు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న 5350 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల పేద విద్యార్థులు ఉన్నతకు విద్యకు దూరమై పరిస్థితి కనిపిస్తున్నది కావున తక్షణమే ఫీజు బకాయిలను విడుదల చేయాలని ప్రశ్నించారు.

ఈ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్మల్ జిల్లాలో పలు అంశాల పైన తీర్మానం చేయడం జరిగింది ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలి, కార్పొరేట్ స్కూల్లో ఫీజులు నియంత్ర చట్టం అమలు చేయాలి, గురుకులాలకు సంక్షేమ హాస్టళ్లకు సందర్భాలు నిర్మించాలి, అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శీతల్కర్ అరవింద్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ ముధోల్ డివిజన్ కార్యదర్శి పరమేశ్వర్ జిల్లా నాయకులు రుద్ర ప్రతాప్ , రజిత, నవీన, ఉదయ్, లకన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు



## నిర్మల్ లోని బంగాల్పేట్ మహాలక్ష్మి వాడలో 3వ రోజు కొనసాగిన బస్తి బాట

నిర్మల్: బుధవారం జిల్లా కేంద్రంలో 3 వ రోజు బస్తి బాట కార్యక్రమంలో భాగంగా స్థానిక బంగల్ పేట్ (మహాలక్ష్మి వాడ) లోఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా ఇంచార్జీ సయ్యద్ హైదర్ బుధవారం పర్యటించారు వార్డులో సరైన రోడ్లు, డ్రైనేజీ మరియు వీధి లైట్లు లేకపోవడంతో వర్షాకాలం వీధులన్ని నీళ్లతో, బురదతో నిండుక పోతుందని నడవడానికి ఇబ్బందిగా ఉందనీ , చిన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రం లేదని కనీసం రేషన్ షాపు సౌఖర్యం లేదని అన్నారు. దీనివల్ల కొన్ని సంవత్సరాల నుంచి ఇక్కడ నివసిస్తున్న ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మంత్రి గారు అభివృద్ధి చేసిన అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నూతన కలెక్టర్ ఆఫీసు కు కూత వేటు దూరంలో ఇంత పెద్ద సమస్య ఉంటే మీకు కనబడడం లేదా అని అన్నారు. ఇంకా ఎక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు . ఇప్పటికైనా,మంత్రి గారు ,జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, స్పందించి వార్డు లోపల సమస్యలు పరిష్కారం చేయించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ టౌన్ కన్వీనర్ ద్యావర్ శెట్టి రవీందర్, కో కన్వీనర్ పట్నం సాయి కుమార్, డివిజన్ మైనారిటీ ఇంచార్జ ఇలియాజ్, టౌన్ యూత్ వింగ్ ఇంచార్జి అఖీప్ ఖాన్ మహిళ వింగ్ నాయకురాలు తిరుమల, సంధ్య, మరియు జిల్లా ఐటి వింగ్ ఇంచార్జి మహమ్మద్ మూసేబ్ పాల్గొన్నారు.




## విద్యార్థులకు నోట్ బుక్స్ స్కూల్ బ్యాగ్స్ షూస్ పంపిణీ

పటాన్చెరువు: సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మండల్ పరిధిలోని చిన్నకంజర్ల గ్రామంలో గల ఎంపీయు పి ఎస్ పాఠశాలలో పార్కర్ హనీ ఫిన్ ఇండియా వారి సహకారంతో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ వారు ఎడ్యుకేషన్ కిట్స్ సరఫరా చేయడం జరిగింది వాటర్ ప్యూరిఫైయర్ , షటిల్, క్యారం బోర్డ్ , వాలీబాల్, ఫుట్ బాల్, లంచ్ ప్లేట్స్, క్రికెట్ కిట్, చెస్, ఇండోర్ గేమ్స్ కిట్స్ అవుట్డోర్ కిట్స్ గేమ్స్ తదితర వస్తువులు ఇవ్వడం జరిగింది గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి గారు పాతశాలలో పిల్లలు చాల మంది ఉన్నారు అందుకు డియో ఆఫీసులో మాట్లాడి ఓక ఎకార స్తలంలో పాఠశాల ను నిర్వహించాలి అని చూస్తున్నాము అన్నారు కార్యక్రమంలో మెడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయుటకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని మా యొక్క ముఖ్య ఉద్దేశం ఈ విధంగా పాఠశాలలో సంఖ్య పెరగాలని కోరుకుంటున్నామని చెప్పారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గారు , మాట్లాడుతూ మా పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు మాకు తరపున విద్యార్థుల తరపున అభినందనలు తెలియజేస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమం ని ఉద్దేశించి లక్ష్మి గారు మాట్లాడుతున్నారు ఇ విధంగా ఏమైనా విద్యార్థులు అందరూ ప్రతి రోజు పాఠశాలకు హాజరు కావాలని కోరుతున్నాము అన్నార్.ఈ కార్యక్రమంలో డిసిపియో రత్నం గారు మల్లాడుతు అందరు చి నరుళ్లు పాటశాలకు రావాలి ప్రభుత్వం పాటశాలలోనే చదవాలి మంచి విద్య అందుతుంది చెనరుల తల్లి దన్రులు కూడా ప్రభుత్వా పాటశాలకి పంపండి అని చెప్పారు ఇ కార్యక్రమలో %ఎ%. మధు సూదన్ రెడ్డి గారు, సి డబ్ల్యూ సి మెంబర్ జి వెంకటేశం గారు, పార్కర్ హనీఫిన్ వారి సిబ్బంది శ్రీమతి లక్ష్మి గారు,చిన్నకంజర్ల ఎంపీయూపిఎస్ పాఠశాల హెచ్ఎం గీతరాణి, సర్పంచ్ నారాయణరెడ్డి గారు , ఉపసర్పంచ్ రామచంద్ర రెడ్డి, రూమ్ టు రీడ్ సంస్థ ప్రతినిధి ప్రేమ్ కుమార్, వైస్ చైర్మన్ జహంగీర్ గారు,%వీజ% చైర్మన్ కురుమ శ్రీను , చెల్డ్ లైన్ కోఆర్డినేటర్ మహాజీబ్ గారు ,మెడ్వాన్ కోఆర్డినేటర్ హాఫీజ్ , పిల్లాలా తలిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది

## గీతాసారాన్ని అందరికీ ప్రభోదించాలి: సర్పంచ్ గుండు మనీష్ గౌడ్

వడాయి గూడెం, (వాయిస్ టుడే 19): భగవద్గీతలో శ్రీకృష్ణుడు సంభోదించినట్లుగా గీతా సారాన్ని పాటించాలని వడాయి గూడెం సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ పేర్కొన్నారు. గ్రామానికి చెందిన కోట చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన గీత సారం డాక్యుమెంటరీ టైటిల్ను మంగళవారం ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మనీష్ గౌడ్ మాట్లాడుతూ మహాభారతంలో చెప్పినట్లుగా గీతా సారాన్ని ప్రతి ఒక్కరూ విధిగా అనుసరించాలని సూచించారు. ఆనాడు శ్రీకృష్ణుడు ధర్మం వైపే నిలబడి యుద్ధాన్ని జయించాడని శ్రీకృష్ణుడు చేసిన హితోపదేశం దేశ ప్రజలకు ఆదర్శనీయంగా ఉన్నాయని కొనియాడారు. గీత సారంలో చెప్పినట్లుగా శ్రీకృష్ణుని సూచనలు విధిగా పాటిస్తే జీవితంలో ప్రతి ఒక్కరు విజయం సాధిస్తారని తెలిపారు. ఈ డాక్యుమెంటరీ ఫిలిం సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రతి ఒకరిలో మార్పు తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో ఇలాంటి డాక్యుమెంటరీ తీసి ప్రజలకు గీతోపదేశం చేయడం శ్లాఘనీయమని డాక్యుమెంటరీ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, నటుడు కోట సుధాకర్, యువజన సంఘం నాయకులు నితీష్ రాజన్, విశాల్, లక్ష్మణ్, కృష్ణ పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా యన్.సి.సి. సర్టిఫికెట్ల ప్రధానత్సోవం




కరీంనగర్ జూలై 19(వాయిస్ టుడే )విద్యార్థులకు క్రమశిక్షణ మరియు అంకితభావం చాలా కీలకమైనవని మరియు అవి కలిగిన వారు వివిధ రంగాలలో విజయాలను సునాయసంగా నమోదు చేయడమే కాకుండా అగ్రగామిగా ఉండవచని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో యన్.సి.సి. క్యాడెట్స్కు సర్టిఫికెట్లు ప్రధానత్సోవానికి కల్నల్ డానియల్ మరియు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డా?కెప్టెన్ బి.మధుసుదన్ రెడ్డి కలిసి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందుకు భారతదేశ చిత్రపటానికి అవిష్కరించి వందనం సమర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ప్రారంభంనుండే పలు సందేశాత్మక విషయాలను మరియు దేశ ప్రతిష్ఠను పెంపొందించే విషయాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలిపారు. నేటి ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేక స్థానం ఉన్నదని మరియు భారతదేశ ఔనత్యం చాలా విశిష్ఠమైనదని తెలుపుతూ విభిన్న కులాలు, మతాలు, వ్యక్తులు ఉన్నప్పటికి భారతదేశం చాలా ఐక్యతకలదని ప్రత్యేకంగా పలు ముఖ్యమైన సంధర్భాలలో చాలా స్పష్టపడుతుందని తెలిపారు. విద్యార్థులకు విద్యార్థి దశ నుండే సామాజిక భాద్యత మరియు దేశం పట్ల ఉండాల్సిన విదేయత గురించి తెలుపడం ఎంతగానో ఉందని చెప్పారు. యన్.సి.సి. అధికారులు వారి ప్రేరణతో మరియు మద్దతుతో పాఠశాలలో యన్.సి.సి. కార్యకళాపాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయని మరియు విద్యార్థులు పలు శిబిరాలకు మరియు పోటీలకు సైతం వెళ్లారని మరియు అందుకు అనుగుణంగా విజయాలనే సాధించడమే కాకుండా ప్రత్యేక గుర్తును కైవసం చేసుకున్నారని చెప్పారు. డానియల్ యన్.సి.సి బెటాలియన్, దళపతి మాట్లాడుతూ చాలా మంది. విద్యార్థులు ఎ గ్రేడ్ ఉత్తీర్ణులైనారని ఇది చాలా హర్షించదగ్గ విషయమని తెలుపుతూ, వారు తెలిపిన పద్ధతుల ద్వారానే విజయాన్ని సునాయసంగా సాధిస్తున్నామని చెప్పారు. ఆల్ఫోర్స్లో విద్యార్థులకు అత్యుత్తమంగా కార్యక్రమాన్ని నిర్వహించి ఖ్యాతి ఘడించారని చెప్పారు. డా. కెప్టెన్ బి.మధుసుదన్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక అవగహన చాలా అవసరమని మరియు దేశ రక్షణకోసమై శ్రమించి అత్యుత్తంగా ఉండాలని చెప్పారు. యన్.సి.సి. లో శిక్షణ పొందిన ప్రత్యేకంగా గుర్తించబడుతారని మరియు పలు పోటీ పరీక్షలలో సామాజికంగా విజయం సాధిస్తారని చెప్పారు. గత మే నెల 23న యన్.సి.సి. అధికారుల సమక్షంలో విద్యార్థులకు వ్రాత పరీక్షను నిర్వహించారని మరియు అందులో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన వారికి నేడు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగిందని తెలుపుతూ అహర్నిషలు కృషి చేసిన బెటాలియన్ ఆఫీసర్లకు మరియు పాఠశాల కేర్ టేకర్కు అభినందనలు తెలిపారు. వి. శ్రేయాన్రెడ్డి, ఫర్హాన్ సాధిక్ సయ్యద్, పి.హెచ్.సామ్ రోహిత్ కుమార్, ఐ.వీరజ్ రెడ్డి, ఎ. మనికంఠ సాయి, సి.హెచ్. వర్షిత్ రెడ్డి, ఆర్. కౌశిల్ బాబు, కె. శివ ప్రణవ్, టి. రిషీంద్ర, ఎ. సాయి నిఖిత రెడ్డి, పి.తన్విశ్రీ, సి.హెచ్ లాలిత్య తదితరులు సర్టిఫికెట్లు పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## చేవెళ్ల వేల్లే ప్రధాన రహదారి... పట్టించుకోని అధికారులు.. ప్రభుత్వానికి చెడ్డపేరు!

శంకర్‌పల్లి: జులై 19: (వాయిస్ టుడే): శంకర్‌పల్లి మున్సిపాల్టీ పరిధిలోని చేవెళ్ల వెళ్లే ప్రధాన రహదారి రెండేండ్ల నుంచి ఎలాంటి మార్పు లేదు. ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం రహదారులకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్టు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చెబుతున్నారు. ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల, కాంట్రాక్టర్లు నాణ్యతలేని రోడ్లు వేసి అధిక సొమ్మునుపోగు చేసుకుంటున్నారు.పట్టణ చుట్టూ ఉన్న గ్రామాల రైతులు వ్యవసాయ పని నిమిత్తం రాకపోకలు సాగించడానికి రోడ్డు దెబ్బతినడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మూడు నెలల క్రితం పర్వేద గ్రామానికి చెందిన మహిళ రోడ్డు పై ఉన్న గుంతల కారణంగా ద్విచక్ర వాహనం పైనుండి కిందపడి అక్కడికక్కడే మృతిచెందింది.ఈ రోడ్డులో ప్రయాణం చేసిన వారు చాలామంది హాస్పిటల్లకు క్యూ కడుతున్నారు. నిత్యం ఉద్యోగానికి వెళ్లే వారి వాహనాలు ఎక్కువ కాలం నడవాల్సిన వాహనాలు రెండు నెలలకే షెడ్డులోకి చేరుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.



## బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి చామకూర మల్లారెడ్డి

బోడుప్పల్, జులై 19 (వాయిస్ టుడే ): బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో భాగంగా కార్మికశాఖామాత్యులు చామకూర మల్లారెడ్డి పర్యటన చేశారు. ఇందులో భాగంగా మేయర్ సామల బుచ్చిరెడ్డి తో కలిసి ముందుగా చెంగిచర్ల ప్రాంతంలో 3వ డివిజన్ యందు గల కృష్ణనగర్ యందు 33.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం 24వ డివిజన్ యందు 40 లక్షలతో కూడిన సి సి రోడ్డు వీరారెడ్డి నగర్ చౌరస్తా నుండి అంబేద్కర్ నగర్ వరకు గల పనులకు శకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్ , BRS అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి , కార్పొరేటర్లు,కో అప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన విభాగం మరియు మున్సిపల్ కమీషనర్ వేణుగోపాల్ రెడ్డి , సిబ్బంది, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమ్మెలో పాల్గొన్న గ్రామపంచాయతీ కార్మికులు: సిఐటియు అల్లి దేవేందర్



చేవెళ్ల..జూలై 19(వాయిస్ టుడే) మొయినాబాద్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి నుండి జోరు వాన కురుస్తున్న కార్మికులు మాత్రం సమ్మెలో పాల్గొంటూ ప్రభుత్వంపై పోరాటం చేస్తూ తమ హక్కుల సాధన కోసం కృషి చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు మున్సిపల్ కార్మికుల మాదిరిగా వేతనాలు పెంచాలని ఈఎస్ఐ పిఎఫ్ కల్పించాలని అన్నారు. పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, 51 జీవో రద్దు చేయాలని, మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ మొయినాబాద్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, సుధాకర్, మాణిక్యం గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### వాహనదారులు, వాట్సాప్ యుజర్స్ తస్మాత్ జాగ్రత్త

### చిగురుమామిడి ఎస్ఐ సామల రాజేష్



చిగురుమామిడి (వాయిస్ టుడే): మండలంలోని ఇందుర్తి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఎస్ఐ సామల రాజేష్ సూచించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ తో పాటు రోడ్ సేఫ్టీ రూల్స్ పాటించాలన్నారు. మైనర్లకు వాహనాలు నడుపుతూ పట్టుబడినట్లయితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే శిక్ష తప్పదని, త్రిబుల్ రైడ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేయరాదన్నారు.

అలాగే వాట్సప్ గ్రూపులలో ఇతరులను కించపరిచే విధంగా, అవమానపరిచే విధంగా పోస్టులు చేస్తే వారిపై, గ్రూప్ అడ్మిన్ పై కేసులు నమోదు చేయాల్సి వస్తుందన్నారు. గ్రామాలలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను, నిర్వహణ భాద్యత గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట సతీష్, మాజీ జడ్పీటీసీ అందే స్వామి, వార్డు సభ్యులు చేల్పురి విష్ణమా చారి, ఎస్ కే సిరాజ్, సుదగొని శ్రీనివాస్, ట్రాక్టర్ డ్రైవర్లు, ట్రాక్టర్ యజమానులు, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాదవ్ అశోక్ నాయక్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న అజ్మీర శ్యామ్ నాయక్

నిర్మల్ : బుధవారం జిల్లా కేంద్రంలోని లలితా మల్టీ హాస్పిటల్ లో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జాదవ్ అశోకనాయక ను రామర్శించి.ఆరోగ్య పరిస్థితి గతులను తెలుసుకున్నారు అనంతరం డాక్టర్ మహేష్ బాబు ని పరిస్థితులను అడిగి తెలుసుకొన్నారు. జాదవ్ అశోక్ నాయక్ గత కొన్ని సంవత్సరల నుండి పిత్తశయం లో రాళ్లు ఏర్పడడం వలన ఇబ్బంది పడుతున్నారు. లలిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో తక్కువ ఖర్చు తో అత్యాధునిక శస్త్ర చికిత్స సాంకేతికపరికరం(లాప్రోస్కోపీ) ద్వారా అతి తక్కువ ఖర్చు తో తక్కువ సమయంలో నొప్పి లేకుండా , శస్త్ర చికిత్స చేసినట్లు యాజమాన్యం, లలిత మహేష్ బాబు తెలిపారు. నిర్మల్ జిల్లాలో పెదప్రజలకు ఆర్థిక భారం, కాకుడదని కార్పొరేట్ హాస్పిటల్ కు దీటుగా నిర్మల్ లో అన్నిరకాల శస్త్ర చికిత్సలు తక్కువ ధరల్లో అత్యధునిక పరికరాలు ,నిపుణులైన వైద్య బృందం సహాయం తో చేస్తునట్లు అత్యవసర చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు.ఆసుపత్రి సిబ్బందిఏయాజమాన్యని వారి సేవాలను కొనియడి శ్యాంనాయక్ వారిని అభినందించారు. అజ్మీర శ్యాం నాయక్ తో సహా నాయకులు ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ శంకర్ బాలల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రోహిదాస్ నాయక్ బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు కాంబ్లే శ్రీ సూర్యకాంత్ ఉపాధ్యాయుడు శ్రీ తానాజీ పాల్గొన్నారు



## శిథిలావస్థకు చేరిన ఇండ్లలో నివాసం ఉండకూడదు

### జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్



కామారెడ్డి జిల్లా:జులై19(వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా సోమవారం రాత్రి నుండి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. వర్షాల కారణంగా గ్రామాల్లో సమస్యలు ఏర్పడితే కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08468-220069 కు సమాచారం అందించాలని సూచించారు. వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఎవరు ఉండవద్దని తెలిపారు. వాగులు ప్రవహించే ప్రాంతాలకు ప్రజలు వెళ్లవద్దని చెప్పారు.



## ఆర్డీఓను కలిసిన టీఎన్జీఓ కార్యవర్గం

కరీంనగర్ జూలై 19(వాయిస్ టుడే )నూతనంగా కరీంనగర్ ఆర్డీఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన కే. మహేశ్వర్ ని జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కార్యవర్గంతో కలిసారు. ఈ సందర్భంగా వారిని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. వారి వెంట జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు శశిధర్, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్, సహాధ్యక్షులు రాగి శ్రీనివాస్, ఇరుమల్ల శారదా, మల్కా రాజేశ్వర్ రావు. మన్మీత్ సింగ్, బల్బీర్ సింగ్, హర్మీందర్ సింగ్, రాజేష్, భరద్వాజ్, నేరెళ్ల కిషన్, పోలు కిషన్, కోట రామస్వామి, రాకేష్, సకేతా రెడ్డి తదితరులున్నారు.



## మానేరులో పాఠశాల కౌన్సిల్ ఎన్నికలు

కరీంనగర్ జూలై 19(వాయిస్ టుడే )కరీంనగర్ లోని మానేరు విద్యాసంస్థలో విద్యార్థులకు పాఠశాల కౌన్సిల్ ఎన్నికలు అట్టహాసంగా నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్, కల్చరల్, జనరల్ కెప్టెన్స్, హౌస్ గ్రూప్ కెప్టెన్, వైస్ కెప్టెన్స్ కు సాధారణ ఎన్నికల తరహాలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారో అదే తరహాలో నిర్వహించారు. ఈ సందర్భంగా మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ..సమాజంలో నిజమైన స్వచ్ఛమైన నాయకుడిని ఎన్నుకునే వజ్రాయుధం ఓటు అని, దీని విలువపై ప్రత్యక్షంగా అవగాహన కలిగించేందుకు ప్రతి సంవత్సరం విద్యార్థుల కౌన్సిల్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక డంపులను సిజ్ చేసిన తాహాసిల్దార్ భరత్

కామారెడ్డి జిల్లా:జులై19(వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం లోని హస్గుల్ గ్రామంలో అనుమతి లేకుండా ట్రాక్టర్ లతో ఇసుక డంపు పోసిన స్థావరాలను కనిపెట్టి అట్టి ఇసుకను తాహాసిల్దార్ సమక్షంలో పంచనామ నిర్వహించి సీజ్ చేయడం జరిగింది. అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కటిన చర్యలు తప్పవని తహాసిల్దార్ భరత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా,బిచ్కుంద ఎస్సై శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ఉద్యోగులు, కార్మికుల రక్షణే మా ధ్యేయం: మేయర్ సునీల్ రావు

కరీంనగర్ జూలై 19(వాయిస్ టుడే )నగరపాలక సంస్థ ఉద్యోగులు, కార్మికుల రక్షణే మా ప్రధాన ధ్యేయం అని మేయర్ సునీల్ రావు అన్నారు. వర్షాకాల నేపథ్యంలో ఫీల్డ్ లెవల్లో పనిచేసే వివిధ విభాగాల ఉద్యోగులకు, కార్మిక సిబ్బందికి నగరపాలక సంస్థ రేయిట్ కోట్ ల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. నగరపాలక సంస్థ దాదాపు రూ.8 లక్షల నిధులు వెచ్చించి 576 రేయిన్ కోట్ లను కొనుగోలు చేసి, పంపిణీ చేయడం జరుగుతుంది. కరీంనగర్ లోని 33వ డివిజన్ క్యాంపు కార్యాలయం వద్ద మేయర్ సునీల్ రావు, కార్పోరేటర్లతో కలిసి హరితహారం సిబ్బంది, కార్మికులకు రేయిన్ కోట్ లను అందజేసి, పంపిణీ ప్రారంభించారు. నగరపాలక సంస్థలో ఫీల్డ్ లెవల్లో పని చేస్తున్న ఇంజనీరింగ్ మంచినీటి సరఫరా, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రానిక్, హరితహారం, పారిశుధ్యం. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ విభాగాల్లో పని చేసే ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులకు రేయిస్ కోట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.. ప్రజలకు సేవలందించడంలో ఉద్యోగ సిబ్బంది. బాధ్యతాయుతంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు జంగిలి సాగర్, కాశెట్టి లావణ్య శ్రీనివాస్, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్టిసి బస్సును ప్రారంభించి విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులను అందజేసిన ఎఫ్డీసి చైర్మన్ వంటెర్ ప్రతాప్ రెడ్డి

మెదక్ తూప్రాన్ వాయిస్ టుడే న్యూస్: ప్రజలకు సేవ చేసినప్పుడే నిజమైన సంతోషమని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు మనోహరాబాద్ తూప్రాన్ మండలంల చెందిన సుమారు 1,000 మంది విద్యార్థులకు ఉచితంగా ఐడి కార్డులను సమాకూర్చరు. ఘనపూర్ గ్రామం నుంచి తూప్రాన్ వరకు తూప్రాన్ నుంచి ఘనపూర్ మీదుగా సికింద్రాబాద్ వరకు ఆర్టీసీ బస్ ను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఘనపూర్ గ్రామం నుంచి కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు తన ఖర్చులతో ఉచితంగా బస్ పాస్ లను ఎఫ్డీసి చైర్మన్ వంటెర్ ప్రతాప్ వారికి అందచేశారు. అదేవిధంగా అనారోగ్యంతో చనిపోయిన గ్రామానికి చెందిన మల్లెబోయిన కంసమ్మ, వీరబోయిన నర్సింహులు కుటుంబాలను ఆయన పరామర్శించి ఆర్థిక సాయం అందించారు . వంటెర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే నా ద్రుష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యలు పరిష్కారం చేస్తామని విద్యార్థులకు బరోసాని ఇచ్చినారు. ఇలాంటి సేవలు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేశ్, మనోహరబాద్ మండల పార్టీ అధ్యక్షుడు పురం మహేష్, రైతు బంధు సమన్మయ కో-ఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులుబద్దం మహేష్, ఎంపిటిసిలు సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, ఉపాధ్యాయులు, ప్రాజప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## చక్రిపురం తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్, జూలై 19 (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గ చక్రిపురం మారుతి నగర్ లో చందన్ నాయక్ ఆధ్వర్యంలో ఆషాడ మాసం బోనాల సందర్భంగా పలారం బండి ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. చందన్ నాయక్ వారి మిత్ర బృందం డప్పు వైద్యాలతో ఊరేగింపు కార్యక్రమానికి రాగిడి లక్ష్మారెడ్డిని ఘనంగా ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన ఫలారం బండి పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారి ఆశీర్వాదం తోపాటు తీర్థ ప్రసాదాలు అందించి చందన్ నాయక్, రాగిడి లక్ష్మారెడ్డి ని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సేల్ ఛైర్మెన్ పత్తి కుమార్, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కంటెస్టెండ్ కార్పొరేటర్ గడ్డం యాదగిరి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సాయిబాబా, మహమ్మద్ రిజ్వాన్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కప్పర సాయి గౌడ్, రామ్ పేల్లి సాయి, రాఘవ, చందు యాదవ్ ఉప్పల్ డివిజన్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, హీరాలాల్ నాయక్,కార్తిక్, మదన్ , అల్లు,పవన్,అజయ్, సన్ని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఆదరణతో, ఉత్సాహంగా, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కొనసాగుతున్న పాదయాత్ర

### ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

ఉప్పల్, జూలై 19 (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రజా ఆదరణతో, ఉత్సాహంగా,వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాదయాత్ర 14వ రోజుకు చేరింది. మీ కోసం మీ ఎమ్మెల్యే పాదయాత్ర 14వ రోజు చర్లపల్లి డివిజన్లోని కుషాయిగూడ భజన మందిర్,శివ సాయి నగర్, లక్ష్మీనరసింహ కాలనీ,సోనియా గాంధీ నగర్, గణేష్ నగర్, మారుతి కాలనీ ,టీచర్స్ కాలనీ, సీతారామ కాలనీ (కటింగ్ కాలనీ) బస్తీలలో ప్రజా ఆదరణతో,ఉత్సాహంగా, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కొనసాగుతున్న పాదయాత్రలో ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నాయకులు స్థానిక బస్తీ,కాలనీల వాసులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు కారు డి




అశ్వాపురం, జులై 19. (వాయిస్ టుడే ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రం లోని హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద ఆర్టీసీ బస్ కారు డీ కొన్న సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం పెట్రోల్ బంక్లో పెట్రోల్ పోయించుకుని రోడ్డు ఎక్కుతున్న కారును ఖమ్మం నుంచి మణుగూరు వైపు వస్తున్న ఆర్టీసీ బస్ డి కొనడంతో కారులోని భార్యాభర్తలకు గాయాలయ్యాయి. అశ్వాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మానవత్వంలో దానవత్వం

### తల్లి తండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు

### ఏవి వెంకట్ స్వామికి మ్యాన్ ఆఫ్ ది గాడ్ అవార్డుతో సన్మానం ప్రదానం

హైదరాబాద్ 19 జులై వాయిస్ టుడే న్యూస్ : హైకోర్టు సీనియర్ న్యాయవాది మానవ హక్కుల సంఘం సౌత్ ఇండియా డైరెక్టర్, తూప్రాన్ గజ్వేల్ మున్సిపాలిటీల లీగల్ అడ్వైజర్ నిరుపేదల పాలిట దైవంగా ఎక్కడైతే అవసరం ఉందో అక్కడ సేవలు అందించిన గొప్ప మనసున్న మహనీయుడు మెదక్ జిల్లా తూప్రాన్ ముద్దుబిడ్డ డాక్టర్ ఎనరెల్లి వెంకట స్వామికి అరుదైన గౌరవం లభించింది. తూప్రాన్ కు చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది డాక్టరేట్ ఎనరెల్లి వెంకటస్వామి నిరుపేద విద్యార్థులు, చదువు కునేందుకు పెన్నులు నోట్ బుక్స్, నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లలను చదివించడం,



ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి బీఆర్ఎస్ పార్టీ నాయకుడుగా ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై రాష్ట్ర సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ కేసీఆర్ చేస్తూన్న సంక్షేమ పథకాలు బంగారు తెలంగాణ మూవీ ద్వారా ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చూపించిన ఘనుడు. తల్లి తండ్రుల పేరిట సుమారు వికలాంగులకు 500 వీల్ చైర్స్ పంపిణీ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన సామాజిక విశ్లేషకులు ఏ వెంకటస్వామి నిరుపేద ప్రజలకు 33 సంవత్సరాల నుండి తన వృత్తి లో న్యాయవాది గా ఉచితంగా సేవలు అందించినందుకు అత్యుత్తమ విశ్వవిద్యాలయాం అయిన అమెరికా కు చెందిన బర్కెలీ టెక్నాలజీ యూనివర్సిటీ వారు గుర్తించి మ్యాన్ ఆఫ్ ది గాడ్ అవార్డ్ ను అందించారు. హైదరాబాద్ లో అమెరికా కు చెందిన థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టర్ ఫెడ్రిక్ ఫ్రాన్సిస్ ఛాన్సలర్ చేతుల మీదుగా " మ్యాన్ ఆఫ్ ది గాడ్ ' అవార్డ్ ను ఇచ్చి ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ అవార్డును స్వీకరించడం తో సమాజ సేవలో మరింత బాధ్యతగా నిరుపేదలకు సేవలుఅందిస్తాను అన్నారు. అసలైన నిరుపేదలకు అందుబాటులో ఉండి ఎల్లప్పుడూ సేవలందిస్తానని తెలిపారు. ఈ అవార్డు రావడంతో చాలా గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు ప్రజా ప్రతినిధులు, సంఘసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బోనాలు సమర్పించాడనికి వస్తున్న దళితులను అడ్డుకోవడం సమాంజసం కాదు: మెకద్దం సుధాకర్




మెదక్ తూప్రాన్ (వాయిస్ టుడే) : మేడ్చల్ జిల్లా రామన్ కోల్ గ్రామంలో బోనాల ఉత్సవాలు సందర్భంగా బోనాలు సమర్పించుకోవడానికి అమ్మవారి ఆలయానికి వచ్చిన దళిత మహిళలను అడ్డుకోవడం మేడ్చల్ జిల్లా రావల్ కోల్ గ్రామంలో జరిగింది. అగ్రకులాలకు దళితుల మధ్య ఘర్షణ ఏర్పడడం జరిగింది. కొద్ది సేపటితరువాత బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇంకా ఈ రోజులలో కులబేధాలు మత భేదాలు ఉండకూడదని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాడే చెప్పడం జరిగింది ఇంకా కులం నాదో కులం ఈ కులాలతోని ఈ మతాలతోని ఈ ఘర్షణలతోని మనం బాగుపడం రేపటి తరానికి కులమంటే తెలవకుండా చేయడమే నిజమైన అంబేద్కర్ ఇజం కులం కాదు ఒకే మనిషి ఒకే కులం అది జ్ఞాన కులం అజ్ఞానులు రాకుండా జ్ఞానంతో బ్రతకాలి మంచి చదువులు చదువుకోవాలి ఈ బోనాల ఉత్సవాలలో కుల గర్షణ తీసుకురావడం చాలా బాధాకరం ఇంకా ఇలాంటి పునా వృతం కాకుండా ప్రభుత్వం చర్య తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు మొకధం సుధాకర్ తీవ్రంగా ఖండించారు. మెదక్ జిల్లా అధ్యక్షులు మొక్కద్దం సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ మల్లి ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అందోళనకార్యక్రమం చేపట్టి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి



మంచిర్యాల జిల్లా జూలై 19 (వాయిస్ టుడే) గురువారం నుండి ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా బీసీ జనాభా ప్రకారం అంతే వాటా ఇవ్వాలని ఉద్యమాలు నడుస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తున్న 32 పార్టీలు బీసీ బిల్లుకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖలు ఇచ్చాయన్నారు. దేశంలో ఏడు శాతం కూడా లేని అగ్రవర్ణాలు దేశాన్ని పాలించడం ఏంటని వారు ప్రశ్నించారు. పార్లమెంట్లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చాకనే రైతులు మాహా రాజుల్లా బ్రతుకుతున్నారు

### భువనగిరి ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి




భువనగిరి,జూలై 19 (వాయిస్ టుడే ప్రతినిధి):- సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చాకనే రైతులు మహారాజుల్లా బ్రతుకుతున్నారని, పంట పెట్టుబడికి రైతుబంధు ద్వారా ఆర్థిక సహాయం,రైతు భీమా,ఉచిత విద్యుత్తు మరెన్నో పథకాల ద్వారా రైతులను ఆదుకున్న ప్రభుత్వం బి ఆర్ ఎస్ ప్రభుత్వమని,కాంగ్రెస్ హయాం లో ఎరువుల కోసం తెలంగాణ లో ఏ ఎరువుల దుకాణానికి వెళ్లినా చెప్పుల లైన్లు దర్శనమిచ్చేయి అని,రోజుల తరబడి లైన్లలో నిల్చున్నా రైతులకు ఎరువులు దొరికేయి కావని,సీఎం కేసీఆర్ వచ్చిన తరువాతే కేంద్రాన్ని నిలదీసి తెలంగాణా వచ్చే ఎరువుల వాటాను పెంచి సకాలంలో రైతులకు ఎరువులను అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని తెలంగాణ ప్రభుత్వం రైతులను ఈవిధంగా అక్కన చేర్చుకొని వారిని మహారాజుల్లా చేస్తుందన్నారు. రైతుల గురించి, రైతాంగ సమస్యలమీద వ్యవసాయ రంగం పై ఏమాత్రం అవగాహన లేని రేవంత్ రెడ్డి,రైతులకు ఇచ్చే విద్యుత్ పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి బుధవారంరోజు వలిగొండ మండలం ప్రొద్దుటూరు గ్రామం రైతు వేదికలో అన్నారు.




## తాగు నీటి సమస్య తీర్చిన సామాజిక సేవకుడు: ప్యాట నారాయణ

మేడిపల్లి (వాయిస్ టుడే) జగిత్యాల జిల్లా భీమారం మండల్ గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి విద్యార్థుల త్రాగునీటి సమస్యను పరిష్కరించిన సామాజిక సేవకుడు గోవిందారం గ్రామ వాస్తవ్యులు ప్యాట నారాయణ గత కొంతకాలంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోవిందారంలో విద్యార్థులకు త్రాగునీటి సమస్య చాలా కాలంగా ఉంది ఇటీవల ఈ సమస్య ఉంది అని పుల్లూరి దేవయ్య మరి కొంతమంది చెప్పగా వెంటనే ఆ సమస్యను పరిష్కరించి అందుకోసం సుమారు ఒక లక్ష 50 వేల రూపాయలతో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్యాట నారాయణ మాట్లాడుతూ ఊరికి సేవ చేయడం చాలా గొప్ప విషయమని అలాగే విద్యను మనం ప్రోత్సహించినట్లయితే అనేక అద్భుత అవకాశాలు సృష్టించిన వారమవుతాం విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకపోతే భవిష్యత్తులో వారు ఉన్నత స్థానంలో ఉంటారు నేటి బాలలే రేపటి పౌరులు అని అని అన్నారు భవిష్యత్తులో ఇలాంటి స్వచ్ఛమైన కార్యక్రమాలు నా వంతు నేను చేస్తాను అని అలాగే ఈ వాటర్ ప్లాంట్ స్కూల్లో పెట్టించడం నా అదృష్టంగా నేను భావిస్తున్నాను అని నేను కాకుండా పదిమంది సేవ చేస్తే ప్రతి ఒక్కరికి ఆత్మసంతృప్తి ఉంటుందని అలాగే ఇక ముందు కూడా మన మండలంలో నా వంతు పరిష్కారమాయే సమస్యలను పరిష్కరిస్తారని ఈ సందర్భంగా ప్యాట నారాయణ అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్ తెలంగాణ జర్నలిస్టుల ఫోరం కన్వీనర్ జుంబర్తి సంజీవ్ మాజీ సర్పంచ్ తోకల నర్సయ్య పుల్లూరి దేవయ్య ప్యాట వెంకటేష్ పోతరాజు వెంకటేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కంపల్లి రాజేష్ దేవరాజం ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పాలన అంటున్న మొండికుంట సర్పంచ్, ఉప సర్పంచ్




అశ్వాపురం జులై 19 (వాయిస్ టుడే న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో ఒకపక్క వరుసగా వర్షాలు కురుస్తుండటం దానికి తోడు గ్రామ పారిశుద్ధ కార్మికులు తమ న్యాయమైన సమస్యలపై పనులు పక్కకు పెట్టి పోరాటం చేస్తుండటంతో పారిశుద్ధం పెరిగిపోయి .ఈగలకు, దోమలకు ,నిలయంగా చెత్త పెరిగిపోతుండటంతో పక్షం రోజులుగా మొండికుంట సర్పంచ్ మద్రి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ మేడవరపు సుధీర్ ,గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ద్వారా వీధుల్లో మరియు ఇండ్లలో ఉన్న చెత్తను సేకరిస్తూ ట్రాక్టర్ ద్వారా డంపు యార్డుకు తరలిస్తున్న తీరును వార్తాపత్రికల ద్వారా టీవీల లో వస్తున్న వార్తలను చూసి చరవాణి ద్వారా జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నత అధికారులు సర్పంచ్ ఉప సర్పంచ్ మీద ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇలా మొండికుంట పంచాయతీకి సేవలు చేయడంతో గ్రామ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సేవ కార్యక్రమంలో సర్పంచ్ మద్రి మల్లారెడ్డి రెడ్డి, ఉప సర్పంచ్ మేడవరపు సుధీర్ ,పాల్గొనడం జరిగింది.

# మంత్రి ఈశ్వర్‌ను కల్సిన మున్నూరుకాపు జిల్లా నాయకులు, విద్యావంతులు

జగిత్యాల జిల్లా బ్యూరో(జులై 19,23)వాయిస్ టుడే:జగిత్యాల జిల్లా మున్నూరు కాపు విద్యార్థిని విద్యార్థులకు వసతి గృహం, లైబ్రరీ బిల్డింగ్ నిర్మాణంకు జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించలని మున్నూరుకాపు జిల్లా నాయకులు, విద్యావంతుల ఆధ్వర్యంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి క్యాంపు కార్యాలయంలో కలసి వినితి పత్రం అందజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించి మంత్రి మాట్లాడుతూ మున్నూరు కాపులకు అండగా ఉంటా అని,జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థలం ఇచ్చే విదంగా కృషి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ , మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బాదినేని రాజేందర్ ,గొల్లపెల్లి జెడ్పీటీసీ జలేందర్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ సంగి సతమ్మ ,హరి అశోక్ కుమార్, చిట్ల రమణ,సమీండ్ల శ్రీనివాస్,సంఘీ శేఖర్,విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు తీగల శ్రీనివాస్,మున్నూరు కాపు వర్తక వ్యాపార సంఘం అధ్యక్షులు



దీటి అంజయ్య పటేల్,మున్నూరు కాపు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బైరం హరికిరణ్,మున్నూరు కాపు జర్నలిస్ట్ పోరం జిల్లా అధ్యక్షులు వంగల రమేష్,మున్నూరు కాపు పట్టణ సలహా దారులు కిలాగడ్డ గంగన్న,మున్నూరు కాపు కళ్యాణ మండపం అసోసియేట్ అధ్యక్షులు గోపు రాజిరెడ్డి,కళ్యాణ మండపం ఉపాద్యక్షులు సిరిపురం రాజేశం,

మాజీ జెడ్పీటీసీ తోట ప్రభాకర్, పాక్స్ చైర్మన్ మంత్రి వేణుగోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆంజనేయులు, ధర్మపురి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సౌల్ల భీమయ్య,ఎంపీటీసీ ల పోరం అధ్యక్షులు మంగళారపు మహేష్,పాక్స్ వైఎస్ చైర్మన్ నవ్వ తిరుపతి ,బి సి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ,పోచమ్మ వాడ సంఘం అధ్యక్షులు కొక్కు గంగాధర్, మున్నూరు కాపు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.